31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 359 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, April, 12, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## బెంగాల్లో తృణమూల్‌కు
# ఓటమి భయం
### అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
### బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ






**కోల్‌కతా,ఏప్రిల్11: పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణనుచూసి మమతా బెనర్జీనేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడు తున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారం లోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ..**

'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి,వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై,రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడినవారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి,శాంతిభద్రతలపై శ్వేతప త్రాన్నివిడుదలచేస్తాం. ప్రతి టీఎంసీ గూండా,సిండికేట్,అవినీ తిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపైచట్టప్రకారం చర్యలుతీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు,విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోఒకవిచారణ కమిషన్‌నుఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లోఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అనిఅన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

### మహాత్మా జ్యోతిబా పులే 200వ జయంతి
## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ..



న్యూఢిల్లీ,ఏప్రిల్11: మహాత్మా జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషిం చు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒ కరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్ప రం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసు కున్నాయి.



మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తు రటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పి కొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.





## పూలే జయంతి - సీఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ,ఏప్రిల్11 :మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.**

# ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు
### తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం - ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు

కోల్‌కతా,ఏప్రిల్11: ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.





### పూలే ఆశయాల సాధనకు...
## బీఆర్ఎస్ కృషి..
### గత పదేండ్లలో విప్లవాత్మక పథకాల అమలు - కేసీఆర్


హైదరాబాద్,: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవిత కాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారు జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకు న్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షత ను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవు తుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకా లం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. పూలే ఆశయాల ను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభు త్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకా లను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టప రిచామని తెలిపారు.

# బిఆర్‌ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు
### కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ములుగు,ఏప్రిల్11:** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆపార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్‌గౌడ్ పర్యటించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు.
ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా,దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని,రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరో పించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రా క్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

### చంద్రుడిని చుట్టి భూమికి చేరిన వ్యోమగాములు - ట్రంప్ కంగ్రాట్స్



న్యూఢిల్లీ: ఆర్టెమిస్-2 లో చంద్రుడిని చుట్టివచ్చిన వ్యోమగాములు ఇవాళ సురక్షితంగా భూమికి చేరుకున్నారు. 9 రోజుల జర్నీ అత్యంత విజయవంత ంగా సాగింది. పసిఫిక్ మహా సముద్రంలో ఓరియన్ క్యాప్సూల్ దిగింది. తమ బృందం ఆరోగ్యవంతంగా ఉన్నట్లు కమాండర్ రీడ్ వైజ్‌మాన్ తెలిపారు. ఆర్టెమిస్ సిబ్బంది భూమికి చేరుకున్న నేపథ్యంలో నాసా రియాక్ట్ అయ్యింది. మానవ అంతరిక్ష పరిశోధనలో ఇప్పుడో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు పేర్కొన్నది. ఆర్టెమిస్‌లో ప్రయాణించిన నలుగురు వ్యోమగాములు చాలా ఆరోగ్యవంతంగా ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. పసిఫిక్ సముద్రంలో దిగిన తర్వాత.. ఆ వ్యోమగాముల్ని అమెరికా నౌకలోకి తీసుకెళ్లారు. భూవాతావరణంలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఆర్టెమిస్ సుమారు ఆరు నిమిషాల పాటు బ్లాకౌట్ ఎదుర్కొన్నది. ఏప్రిల్ ఒకటో తేదీన ఆర్టెమిస్ నింగికి ఎగిరింది.

## రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం వద్దు...
### హరీశ్ రావు విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్



హైదరాబాద్,: గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన రైతు రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని, తమ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో రైతులకు లబ్ధి చేకూరుస్తోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన.. రుణమాఫీ, రైతు భరోసా అంశాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల మంది రైతులకు, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీని విజయవం తంగా పూర్తి చేశామని ఆయన వివరించారు. సుమారు 40 బ్యాంకులు అందించిన డేటా ఆధారంగా అర్హులైన ప్రతి రైతుకూ ఈ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నామని తుమ్మల క్లారిటీ ఇచ్చారు.



### నేడు ఇంటర్ ఫలితాలు
# విడుదల...
### అధికారికంగా ప్రకటించిన బోర్డు

**హైదరాబాద్,ఏప్రిల్11 : తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్కక్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది.**

# కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు

- ఏ జి పి పసుల కృష్ణ
- ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం
- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు



**ప్రజా దర్బార్ ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11:** కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఏ జి పి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు కొని ఆడారు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎన్నడు లేని విధంగా కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి వన్ సైడ్ లో ఎల్లారెడ్డిపేట మండల మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సభావేదిక పై మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల ప్రతినిధులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. సామాజిక విప్లవ పితామహుడు మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు 18 27లో ఏప్రిల్ 11న జన్మించాడని 1890 వరకు ఆయన కొనసాగరన్నారు సావిత్రిబాయి పూలేను 14 సంవత్సరాల వయసులో వివాహం చేసుకొని అనంతరం ఆమెను చదివించి టీచర్ ట్రైనింగ్ ఇప్పించగా తొలి మహిళ ఉపాధ్యాయులుగా ఆమె ఉద్యోగంలో చేరారన్నారు మహిళలు చదివి సమాజంలో ఉద్ధరించాలంటే మహిళలకు చదువు అవసరం అని అనేక పాఠశాలలో నెలకొల్పినారని ఆయన గుర్తు చేశారు,ఎఎంసి చైర్మన్ షేక్ సబీర బేగం గౌస్ .సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంద. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామనన్నారు, డిప్యూటీ ఎమ్మార్వో గోపాల్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్ అగ్రహారం సర్పంచ్ మామిండ్ల కిషన్ , మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి, కో కన్వీనర్ ఖానాపూర్ లక్ష్మణ్, మీసం రాజ్యం నంది కిషన్ కంచర్ల నర్సింలు , సింగారం దేవరాజు, తిరుపతి, జితేందర్, కంచర్ల పరుశురాములు మానుక కుమార్ యాదవ్, మాలోత్ కిరణ్ నాయక్ అనిల్ ఎడ్ల సందీప్ వివిధ కుల సంఘాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సే2 పరీక్షల నిర్వహణ పరిశీలించిన

-మండల విద్యాధికారి వీరేంద్రబాబు



**ధరూర్ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్ ):**జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలోని పలు పాఠశాలల్లో జరుగు తున్న ఎస్సే 2 పరీక్షలను మండల విద్యా ధికారి రవీంద్ర బాబు శనివారము తనిఖీ చేశారు. చిన్నచింతరేవుల,రేవులపల్లి లోని పాఠశాలలను సందర్శించి పరీక్షల తీరు ను సమీక్షిం చారు. ఎండ తీవ్ర త దృష్ట్యా పరీక్షలు ముగిసిన వెంటనే విద్యార్థులు సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాలలో హనుమాన్ చాలీసా పారాయణం



**అల్వాల్, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):** అల్వాల్ పట్టణ పరిధి మచ్చ బొల్లారంలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. సిటిజెన్ కాలనీలోని స్వయంభూ ఆంజనేయ ఆలయం, సంజీవిని ఆంజనేయ ఆలయాలలో భక్తులు కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు హనుమాన్ చాలీసా చదివి భారతీయ సంస్కృతి, దేశాన్ని కాపాడాలని అవగాహన కల్పించడం అని నిర్వాహకులు భోగ విష్ణుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారి దక్షిణ మూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలి . సీపీఎం

**గద్వాల ఏప్రిల్ 11 ప్రజాదర్బార్:**గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేస్తున్న పని స్వభావం ఒకటే అయినప్పుడు ఒక్కో కార్మికుడికి వేతనాలు ఉద్యోగ భద్రతలలో వ్యత్యాసాలు ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. ఆర్టిజన్ కార్మికులు కొత్త కోరికలను కోరడం లేదని ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీనే అమలు చేయాలని అడుగుతున్నారని అన్నారు. రెండు సంవత్సరాలుగా ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతోనే కార్మికులు సమ్మెలోకి వెళ్లారని,వారి న్యాయమైన డిమాండ్ల ను శాంతియుత వాతావరణంలో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యను పరిష్కరించకుండా పర్మనెంట్ ఉద్యోగులతో విధులు నిర్వహిస్తూ, యూనియన్ నాయకత్వాన్ని బెదిరింపులకు గురి చేస్తూ సమ్మె నిర్వీర్యానికి ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. చట్టబద్ధంగా



కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారని, కాల పరిమితి ప్రకారం అధికారులు స్పందించకపోవడంతో తప్పని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు వెళ్లడం జరిగింది అన్నారు. కార్మికులకు పదోన్నతులు కల్పించడంలో విద్యార్హతను బట్టి సముచిత స్థానం ఇవ్వడంలో అన్ని రకాలుగా ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తున్నదని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా తక్షణమే ఆర్టిజన్లను చర్చలకు ఆహ్వానించి వారిని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమ తీవ్రతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు అంజి ఆర్టీ జన్ యూనియన్ చైర్మన్ శివప్రసాద్ కో కన్వీనర్ రాజు, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# నూతన విద్యా కమిషన్‌పై వ్యతిరేక స్వరాలు

**అల్వాల్, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):** అల్వాల్ మండలంలోని ఎస్పీఆర్ డిగ్రీ కళాశాలలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్--2026 నివేదికపై చర్చాగోష్టి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిషన్ నివేదికను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాతీయ సలహాదారు మడిశెట్టి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, కమిషన్ ప్రతిపాదనలు విద్యలో అసమానతలను పెంచే ప్రమాదం ఉందని, ప్రైవేటీకరణకు దారి తీసే సూచనలు పేద, గ్రామీణ విద్యార్థులకు నష్టకరమని విమర్శించారు. స్థానిక భాషల ప్రాధాన్యత తగ్గించడం, ఫీజుల పెంపు అవకాశాలు, ప్రభుత్వ పాఠశాలల బలహీనత వంటి అంశాలను తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ, పాఠశాలల ఏర్పాటు, మధ్యాహ్న భోజన పథకం, ఫీజుల నియంత్రణ, 10o2o3 విధానం కొనసాగింపు, ఈఏపీసెట్ యథాతథంగా నిర్వహణ, కాంట్రాక్ట్ నియామకాల రద్దు



వంటి పలు అంశాల్లో మార్పులు చేయాలని సూచించారు. విద్య అందరికీ హక్కు అని, కమిషన్ నివేదికను పునఃసమీక్షించి విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలతో కొత్త విధానం తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే199వ జయంతి వేడుకలు

**నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్ )** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గరమహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతిని అంబేద్కర్ ఐడియాజీ మిషన్ వ్యవస్థాపకులు టీచర్ మద్దిలేటి ఆధ్వర్యంలో,అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి రాములు గద్దం విజయ్ రామకృష్ణ తదితర నాయకులు మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి ఆయన ఆలోచనలు,పోరాటాలు కారణమయ్యాయని,ఆయన ముఖ్యంగా విద్యపై దృష్టిని సారిస్తూ,ఈ సమాజానికి విద్య జ్ఞాన నేత్రం లాంటిది.సమాజ విముక్తికి మార్గమని తెలిపారు. విద్య లేనందున లేనందున విజ్ఞానము లేకుండా పోయింది.విజ్ఞానము లేనందున నైతికత లేకుండా పోయింది. నైతికత లేనందునఐక్యత లేకుండా పోయింది. ఐక్యత లేనందున శక్తి లేకుండా పోయింది.శక్తి లేనందున విత్తం లేకుండా పోయింది.విత్తంలేనందున పురోగతి లేకుండా పోయింది. పురోగతిలేకనే శూద్రులు పదోగతిపాలయ్యారు అని చెప్పారు.పూలే గారు 1882 లో హంటర్ కమిషన్ ముందు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను,ఉచిత నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టి, కుల,మత,లింగ వివక్ష లేకుండా అణగారిన వర్గాలకు అందరికీ విద్యను అందించాలని,అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో జనాభా ప్రాతిపదికన అందరికీ ప్రాతినిధ్యం ఉండాలని కమిషన్ ముందు వాదించారు.పూలే గారు సంఘసంస్కర్తనే కాదు,తత్వవేత్త,ఆర్థికవేత్త, రాజకీయవ్యూహకర్త అని కొనియాడారు ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం నేటి తరానికి ఎంతో ఎంతో ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గోవర్ధన్ చంద్రయ్య సాయిబాబా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ నగర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

- ప్రారంభించిన మాజి డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్
- క్షయ నిర్మూలనకు ముందడుగు



**మేడిపల్లి,ఏప్రిల్11(ప్రజా దర్బార్) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ హనుమాన్ నగర్‌లో తెలంగాణ ప్రభుత్వ స్వస్థ నగరం – పట్టణ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత ఆరోగ్య స్క్రీనింగ్,ఎక్స్–రే శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు పైబడిన వారు ఉచిత ఎక్స్–రే, బీపీ,షుగర్ పరీక్షలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్న స్వచ్ఛంద సేవకులకు ప్రజలు సహకరించాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న వారికి రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని గుర్తించే ఎక్స్–రే పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛంద సేవకులు ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య వివరాలను సేకరించారు.క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పట్టణ ప్రాంతాల్లో నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు,స్థానిక నాయకులు, ఆరోగ్య శాఖ అధికారులు,స్వచ్ఛంద సేవకులు,పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సహాయం. అందించిన. బంజారా సేవా సంఘం అధ్యక్షులు నేనావత్. శంకర్ నాయక్

**ప్రజాదర్బార్. మహేశ్వరం ఏప్రిల్.11** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం.పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి నేను ఉన్నాను అంటూ నేనావత్ శంకర్ నాయక్ కేశవ్ ఇంప్రా డె వలా పర్స్ . నా వంతుగాసహాయం న్గా పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థికసహాయము 5000 /రూపాయలను రాత్లావత్ హనుమంతువారి కుటుంబానికి అందించడముజరిగింది. . శంకర్ నాయక్ మాట్లాడుతూ నేను బంజారా సేవా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల పదవి ఉన్నంతవరకు పేదింటి ఆడబిడ్డలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. రాత్లావత్ హనుమంతు కుటుంబం పేదింటి ఆడపిల్లలకి సహాయం అందించడంలో మా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులకు మా కుటుంబం ధన్యవాదాలు తెలిపాము ఈ కార్యక్రమంలో మల్తూర్ కార్ ఈశ్వర్ జి. శివ టీటీ గౌడ్. నేనా వట్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**రాయపోల్ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):**భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి దిశా నిర్దేశం చూపించిన మార్గదర్శి బాబాసాహెబ్ అంబేద్కర్ ఏప్రిల్ 14 న రాయపోల్ మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దామని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఏప్రిల్ 14 జయంతి రోజున ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. యువత ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల దళిత బహుజనలు, ప్రజాసామికవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం ద్వారా అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉషనగల్ల స్వామి, తుడం నర్సింగరావు, తుడం స్వామి,యూసుఫ్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాచాపూర్ సర్పంచ్



**మేడిపల్లి /జగిత్యాల/ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)** ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నెన్నో హామీలు ఇస్తూ గెలిచిన తర్వాత మాట తప్పిన నాయకులు ఎందరో కానీ జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని మాచాపూర్ గ్రామ సర్పంచ్ పెటరీ రోజా– నాగరాజు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గెలిచిన 5 ఏళ్ల పదవి కాలంలో గ్రామంలో జరిగే ప్రతీ ఆడబిడ్డ పెళ్లి కి 5116 వేల రూపాయలు ఇస్తానని మాట తప్పకుండా గ్రామానికి చెందిన దొడ్డి నర్సు –కీ శే పెద్ద కొండయ్య ల కూతురు వనజ.రాకేష్ వివాహం జరగగా నూతన జంట కు 5116 రూ.లు శనివారం రోజు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేటరీ రోజు నాగరాజు గ్రామస్థులు లక్ష్మణ్.రవి. చిరంజీవి. శంకర్ రాకేష్,రాజయ్య గట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు - కండ్లకోయలో నిర్వహణ









**మేడ్చల్,ఏప్రిల్11 (ప్రజా దర్బార్):**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ నియంత్రణ మరియు నియంత్రణ పటిష్టత దినోత్సవం' సందర్భంగా కండ్లకోయలోని సి.ఎం.ఆర్ ఫార్మసీ కళాశాలలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు, ర్యాలీ శనివారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల ముగింపుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సి. ఉమ గౌరి యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని సూచించారు. సైబరాబాద్ నార్కోటిక్స్ డీఎస్పీ పి. భిక్షపతి రావు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువతను అప్రమత్తం చేశారు. సి.ఎం.ఆర్ గ్రూప్ చైర్మన్ సి. హెచ్. గోపాల్ రెడ్డి ఔషధాల దుర్వినియోగంపై అవగాహన అవసరమని పేర్కొనగా, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ శర్మ మందుల విక్రయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. లక్ష్మీ నారాయణ డ్రగ్స్ నియంత్రణ చర్యలు, QR కోడ్ వెరిఫికేషన్, ఫిర్యాదు వ్యవస్థపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు, కెమిస్టు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాకెప్పుడు పదవులు?

## -నామినేటెడ్ పోస్టుల కోసం నాయకుల ఎదురు చూపులు




**హైదరాబాద్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 11:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు కావస్తున్నా,నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో మాత్రం ఇప్పటికీ స్పష్టత కనిపించడం లేదు.పండుగలు,గడువులు దాటిపోయినా,''త్వరలోనే''అనే హామీలు తప్ప కార్యాచరణ కనిపించకపోవడం నేతల్లో అసంతృప్తి పెంచుతోంది.పార్టీ నాయకత్వం పదే పదే "వారం,పది రోజుల్లో"అని గడువులు ప్రకటిస్తున్నా,అవి అమలులోకి రావడం లేదు.దీంతో అసలు ఈ పోస్టులు వస్తాయా లేదా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి పార్టీ సమావేశాల్లోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సూచించి,జిల్లాల వారీగా జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా ఇంచార్జిలను నియమించి జాబితాలు కూడా సిద్ధం చేశారు.అయినప్పటికీ,ఇప్పటికీ ప్రక్రియ ముందుకు సాగకపోవడం గమనార్హం.ఇటీవల కుల సంఘాలకు చెందిన కార్పొరేషన్లలో 16--17 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించినా,నెలలు గడిచినా ఎలాంటి పురోగతి కనిపించలేదు.ఇప్పుడు మళ్లీ కొత్త గడువు ప్రకటించడంతో నాయకుల్లో అసహనం పెరుగుతోంది.సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్,ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి కీలక నేతల మధ్య చర్చల అనంతరం పేర్లు ఫైనల్ అవుతున్నాయనే సమాచారం ఉన్నా,సమన్వయం లోపమే ఆలస్యానికి కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటివరకు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినా,డైరెక్టర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.ఇవి భర్తీ చేస్తే చాలామంది నాయకులు సంతృప్తి చెందే పరిస్థితి ఉన్నప్పటికీ,ఆ దిశగా కూడా చర్యలు కనిపించడం లేదు.క్షేత్రస్థాయిలో క్యాడర్‌లో అసంతృప్తి పెరుగుతుండగా,నాయకులు మాత్రం పదవుల కోసం ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారు.చాలా కాలం తర్వాత పదవి వచ్చినా,ఆ ఉత్సాహం తగ్గిపోతుందనే భావన వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా ఈ నామినేటెడ్ పోస్టుల భర్తీపై స్పష్టత తీసుకువచ్చి,సాగదీతకు ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నారు.

# మేనమామ కిరాతకం..... బాలికపై అఘాయిత్యం..

## - నిందితుడుపై ఫోక్సో కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

**వేములపల్లి ఏప్రిల్ 11 ప్రజా దర్బార్:-** తండ్రి స్థానంలో ఉండి అన్ని తానై చూసుకోవలసిన మేనమామే కోడలిని బలవంతంగా లోబరుచుకొని పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన జరిగి ఏలు గడుస్తున్నప్పటికీ అతని ఆగడాలు ఆపకపోవడంతో విసుగు చెందిన ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది దీంతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితులపై ఫోక్సో కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ గ్రామీణ సీఐ పీఎన్డి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల పల్లి మండలం చెందిన ఓ కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటుంది. తమ కుమార్తెను కొన్నేళ్ల క్రితం దామరచర్లలో చదివించారు ఆ సమయంలో ప్రతి ఆదివారం బాలికను చూసి రావాలని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మేనమామ అయిన కోడి రెక్క నాగేందర్ కు చెప్పారు. ప్రతి ఆదివారం పాఠశాలకు వెళ్లి బాలికను కలిసే అతడు ఆమె ఎనిమిదో తరగతిలో ఉండగా లోపర్చుకున్నాడు అప్పటినుంచి పలుమార్లు బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు అన్నారు. తరువాత బాలిక హైదరాబాదులో ఉంటున్న తల్లిదండ్రుల వద్దనే ఉంటూ ఉన్నత చదువుతోంది. ఈ క్రమంలో తనతోనే ఉండాలని వివాహం చేసుకోవద్దని యువతని వేధిస్తుండడంతో బాధితులు ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించారు. అక్కడి నుంచి కేసు వేమనపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా విచారణ చేపట్టి ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని శుక్రవారం రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# యాదాద్రిలో ఎన్ఎంఎంఎస్ యాప్‌పై శిక్షణ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 11:**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్ఎంఎంఎస్ ఫేస్ ఆథెంటికేషన్ మొబైల్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వంగపల్లి,మాస్కుంట,చౌటుప్పల్ రైతు వేదికల్లో మొత్తం 17 మండలాల సిబ్బందికి ఈ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు,టెక్నికల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లు,అదనపు కార్యక్రమ అధికారులు పాల్గొన్నారు. హాజరు నమోదు విధానం,ఫేస్ ఆథెంటికేషన్ ప్రక్రియ,వర్కింగ్ మేట్స్ ఎంపిక,యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఆర్ డీఓ టి.నాగిరెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎంఎంఎస్ యాప్ వినియోగంతో పనుల్లో పారదర్శకత



పెరుగుతుందని తెలిపారు. ఫీల్డ్ సిబ్బంది యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డిఓ సురేష్,ఏపీడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలి

## - ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 11:**మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... పూలే విద్యా విస్తరణ,సమానత్వం,మహిళా సాధికారత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు .అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పూలే మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావుడని,ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.తదుపరి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమాజంలో వివక్ష లేకుండా సమాన అవకాశాలు



కల్పించడమే పూలే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి,వైస్ చైర్మన్ మంజుల ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేణుక బాబు రావు,గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, బీసీ కుల సంఘాల సభ్యులు,ప్రజా ప్రతి నిధులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 11(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామానికి చెందిన ధరావత్ వెంకటేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి శ్రీ పలుగుల మైసమ్మ పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ తరపున 50 కిలోల బియ్యము ,5 కేజీల నూనె ,10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజు కోశాధికారి సంతోష్ మాజీ కోశాధికారి పిడుగు శ్రీశైలం, జనరల్ సెక్రెటరీ బోల శ్రీశైలం రెడ్ల వెంకటేశం ధరావత్ రవి, మాజీ ఉపాధ్యక్షులు హుస్సేన్ ,ఆకుల రాజు, కనకరాజు, స్వామి, వనిత్ కుమార్ ,సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**నర్సాపూర్ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)**నర్సాపూర్ పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి టీఎస్ యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి అజయ్ కుమార్, కార్యదర్శి కె రవి, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, రమేష్ రాజ్ ,చంద్రశేఖర్,



అప్పలనాయుడు, శ్రీనివాస్, నజీర్, రవి, గణేష్, రాంబాబు, కళా రాములు, బాల్ సింగ్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ-కేవైసీ రద్దు చేయాలి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను పనికి దూరం చేస్తున్న ఈ-కేవైసీ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కూరెళ్ల గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ,ఉపాధి కూలీలకు తగిన వేతనం అందడం లేదని,పని ప్రదేశాల్లో తాగునీరు,నీడ,వైద్య సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.రోజుకు కనీసం రూ.800 కూలీ చెల్లించి,సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని కోరారు.ప్రమాద బీమా సౌకర్యం



కల్పించాలని, పేదలకు భూమి పట్టాలు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ,జిల్లా నాయకులు వేముల బిక్షం,మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య ,గ్రామ నాయకులు మల్లయ్య,వెంకటేశ్వర్ రావు ,గీత, నర్సింహ ,రమేష్,బుగ్గయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి....



**యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 11(ప్రజాదర్బార్)**మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు .శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక కార్యకర్త ,మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి అని అన్నారు. నిత్య స్ఫూర్తి ప్రదాత వివక్ష లేని మానవత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తాత్వవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సలీం, జూనియర్ అసిస్టెంట్లు, జీపీఓలు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 11:**యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొని జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో విద్యా విస్తరణ,మహిళా సాధికారతకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.డీఎం మురళీ కృష్ణ మాట్లాడుతూ,జ్యోతిబా పూలే జీవిత సందేశాలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ విద్యా ప్రాముఖ్యతను గుర్తించి సమానతా సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిటీ సభ్యులు అనంతుల శ్రీనివాస్, కోలనుచెలమి లవయ్య,శోకం వెంకయ్య,పి.నరసింహ,ఎల్లయ్య,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో లేబర్ కార్డులు

**అల్వాల్, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలో సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఈ-శ్రమ్ కార్డులు, ఆబా కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్వాల్ పీఎస్‌కు చెందిన ఎస్సై దేవేందర్ హాజరై కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నర్ల సురేష్ మాట్లాడుతూ, కార్మికులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేం దుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్, మధుసూదన్ రెడ్డి, డప్పు రాజు, రాజేష్, సాయి వంశీ, విజయ్, ధనరాజ్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Sunday, April, 12, 2026

# జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో
- మహబూబాబాద్ కలెక్టరేట్లో జ్యోతిరావు పూలే 199వ జయంతి



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టు ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):** అందరికీ విద్య అందాలనే ధృడ సంకల్పంతో పాఠశాలలను నిర్మించి మహిళలకు సైతం విద్యను నేర్పిన మహనీయుడు గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజల కోసమే కాకుండా మహిళల విద్య అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆరిపిరాలలో……. కుల వివక్ష సామాజిక న్యాయం మహిళలకు చదువు పట్ల ఎన్నో అవమానాలను సహించి పాఠశాలలను సైతం నిర్మించి విద్యను అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సర్పంచ్ సిహెచ్ స్వాతి రాజు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని జ్యోతిరావు సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి



అశోక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లు బీవీ.రావు, సిహెచ్ దర్గయ్య, మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు. విద్యార్థులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తలారి అశోక్ స్వీట్స్ పంపిణీ చేశారు. జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి. జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.

## ప్యూరిఫైయర్ ఆర్వో మిషన్ బాల పెయింటింగ్ ల కై టెండర్ ప్రక్రియ పొడిగింపు

- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్,గూడూరు, మహబూబాబాద్, మరి పెడ తొర్రూరు లలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ల (50)అంగన్వాడీ కేంద్రాలకు వాటర్ ప్యూరి ఫైయర్, ఆర్వో మిషన్, బాల పెయింటింగ్ ల నిమిత్తం జారీ చేసిన టెండర్ ప్రక్రియ తేదీ పొడిగింపు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపిన వివరాల ప్రకారం టెండర్ ప్రక్రియ కోసం తేదీని పొడిగింపు చేస్తూ వచ్చిన దరఖాస్తులతో పాటు ఇకపై వచ్చే దరఖాస్తుల స్వీకరణ కోసం గడువు పెంచి సంబంధిత నమూనా దరఖాస్తు ఫారం జత చేసి ప్రకటన జారీ చేయడం జరుగుతుందని, కావున ఆసక్తిగల వారు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి - కలెక్టర్

**ఆరోగ్యనల్లగొండ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్)** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఐఏఎస్ పిలుపునిచ్చారు.శనివారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్ లో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తేనింగ్ డే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ,తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు.మత్తు పదార్థాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.మందుల కొనుగోలు సమయంలోను= కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను



కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ,ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు.ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహా రావు. విద్యార్థులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.కరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి – కలెక్టర్

## ఆడబిడ్డల పెళ్ళిళ్ళకి చేయుత అందిస్తున్న శాంతి తుల్సిరాం నాయక్

**కుల్కచర్ల,ఏప్రిల్ 11(ప్రజా దర్బార్)**గత ఏనిమిదేళ్ళుగా శాంతి కానుక పేరుతో తమ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలలో ఉన్న ఆడపడుచుల వివాహాలకి అండగా నిలిచి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడానికి కృషి చేస్తున్నామని పటేల్ చెరువు తండా సర్పంచ్ శాంతి తుల్సీరాం నాయక్ అన్నారు.శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామపంచాయతీకి చెందిన జరుప్లారమణీబాయి,బాబ్యా నాయక్ దంపతుల కూతురు సానిక వివాహానికి బియ్యం,వంట సామాగ్రి, వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్,వార్డు సభ్యులు,జిపి వర్కర్స్ దశరత్,



రాము వెంకట్, డీలర్ సురేందర్, తండావాసులు పాల్గొన్నారు

## నేడే యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వెల్దుర్తి ఏప్రిల్ 11 ప్రజా దర్బార్**మండల పరిధి నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధి పెద్దపూర్ గ్రామంలో యాతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మెగావత్ రవి తెలిపారు ఈ ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు పెద్దాపూర్ గ్రామంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో గ్రామస్తులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని అన్ని గ్రామాల నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలల్లో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**వెల్దుర్తి ఏప్రిల్ 11 ప్రజా దర్బార్**మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధియుడు సాంబయ్య మాట్లాడారు. అంటరానితనం కుల వివక్షత నిర్మూలలతో పాటు మహిలో ధరణకు వారి విద్య కోసం కృషిచేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి శ్రీనివాసరావు నరసింహారెడ్డి విజయ్ మోహన్ రాజు ఖదీర్ భాష చార్లెస్ వెంకటరెడ్డి




జయసుధ అమూల్య నవనీత రాధిక ప్రియదర్శిని రేణుకాదేవి ప్రశాంతి దేవి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

- మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మీరాజ యాదవ్

**నర్సాపూర్ ఏప్రిల్ 11( ప్రజా దర్బార్ )**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాచనూరి లక్ష్మి రాజు యాదవ్ అన్నారు. శనివారం తొలి తరం మహా నాయకుడు మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ నివాసంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి, చైర్మన్ లక్ష్మీ రాజ్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు .ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీ రాజ్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపడానికి, సమానత్వం, విద్య హక్కు అందరికీ అందించాలని కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. విద్య



స్వేచ్ఛ న్యాయం కోసం పోరాటం చేసిన తొలి తరం మహా నాయకుడు మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయనఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, ఇలియాస్ ఖాన్, శివకుమార్, రవిశంకర్, జగదీష్ ,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా ఏర్పుల స్వామి



చిట్యాల ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్)చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మ గూడెం యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా ఏర్పుల స్వామి యాదవ్, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్ యాదవ్, కోశాధికారిగా మద్ది మధు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ



రానున్న కాలంలో యాదవ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యాదవులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు.నా ఎన్నికకు సంహరించిన యాదవ సంఘం నాయకులకు సభ్యులకు యువజన నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్‌షిప్

**గోవిందరావుపేట, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్):**తెలంగాణ మోడల్ స్కూల్, చల్వాయి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులు హెల్త్ కేర్, బ్యూటీ అండ్ వెల్నెస్ ట్రేడ్‌లలో ఇంటర్న్‌షిప్ నిర్వహించారుబ్యూటీ అండ్ వెల్నెస్ ములుగు జిల్లా కేంద్రంలోని బ్యూటీ పార్లర్‌లో విద్యార్థులు ప్రాక్టికల్ శిక్షణ పొందుతున్నారు. హెల్త్ కేర్ గోవిందరావుపేట, తాడ్వాయి, చుంచుపల్లి, వాజేడు, వెంకటాపురంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లలో విద్యార్థులు ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు ఇంటర్మీడియట్ విద్యతో పాటు వృత్తి విద్యను పూర్తి స్థాయి ప్రమాణాలతో అందించడం ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలో స్థిరపడే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డి ఇంటర్న్‌షిప్‌లను మెచ్చుకుని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.



ఒకేషనల్ ట్రైనర్స్ టి. సౌజన్య,పాయం పావని విద్యార్థులతో కలిసి ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ జి. కుమార్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి పెరిగి, తక్కువ సమయంలో జీవితంలో స్థిరపడే అవకాశం లభిస్తుంది" అని తెలిపారు.

## బైక్ లను ఢీ కొట్టిన కారు ముగ్గురికి తీవ్ర గాయాలు

**నర్సాపూర్ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)** రెండు బైకులను కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డు నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన శంకర్ ద్విచక్ర వాహనంపై నర్సాపూర్ వైపు వస్తున్నాడు ఇదే రోడ్డులో కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం జల్దిపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ ద్విచక్ర వాహనంపై వస్తున్నట్లు తెలిపారు. ఈ




క్రమంలో ఈ ఇద్దరి ద్విచక్ర వాహనాల వెనకనే వస్తున్న తునికి పంచాయతీ పరిధిలోని హరిచంద్ర తండాకు చెందిన కాట్రో సాయి కారు అదుపుతప్పి రెండు ద్విచక్ర వాహనాలను కారు తో ఢీ కొట్టాడని తెలిపారు. దీంతో ఈశ్వర్ శంకర్ లతో పాటు కారు నడుపుతున్న సాయి కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయిస్తున్నారు. వీరి వెనుకనే వస్తున్న గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## ఈనెల 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు



**కొడిమ్యాల /జగిత్యాల/ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)** తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, కొడిమ్యాలలో 2026--27 విద్యాసం వత్సరానికి గాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం ఏప్రిల్ 19వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు.ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. అలాగే 7, 8, 9, 10 తరగతుల్లో మిగిలిన సీట్లకు ప్రవేశం కోరే విద్యార్థులకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ వశ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె సూచించారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి



**నర్సాపూర్ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)**నర్సాపూర్ పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి టీఎస్ యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి అజయ్ కుమార్, కార్యదర్శి కె రవి, జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, రమేష్ రాజ్ ,చంద్రశేఖర్, అప్పలనాయుడు, శ్రీనివాస్, నజీర్, రవి, గణేష్, రాంబాబు, కళా రాములు, బాల్ సింగ్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి: వేడుకలు



ఉప్పునుంతల ప్రజా దర్బార్ ఏప్రిల్ 11 శనివారం నాడు మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల లో జ్యోతిరావు పూలే 199వ జయంతి ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పూలే చిత్ర పటానికి పూలమాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగీత లు జ్యోతిరావు పూలే గురించి విద్యార్థులకు వివరిస్తూ వారు అందరికీ విద్యను అందించడానికి తన బార్య సావిత్రి భాయి పూలేతో కలిసి 1848 వ సంవత్సరంలో బాలికల కోసం, సమాజంలోని నిమ్న వర్గాల కోసం స్వాతంత్ర్యానికి పూర్వమే 52 పాఠశాలలు స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేసిన విద్యా వేత్త అని, 1873 సంవత్సరంలో సత్యశోధక సమాజ్ ను స్థాపించి లింగ వివక్షతకు, కుల వివక్షతకు, సమాజంలోని అసమానతలకు, బాల్య వివాహాలకు, సతీసహగమనం కు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన సామాజిక విప్లవకారులు అని వారి సేవలను కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# వార్షికోత్సవానికి ముస్తాబైన సాయిబాబా ఆలయం



మంగపేట,ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్) ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురంలో వెలిసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 12న, 16వ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ, సాయిబాబా భక్త మండలి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయంతో పాటు పరిసరాలు మొత్తం వార్షికోత్సవ వేడుకలకు ఆలయ ప్రాంగణం మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దారు. 12న, సాయిబాబా వార్షికోత్సవ కార్యక్రమం మంగపేట మండలంలోని కమలాపురం లో శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం 16 వ వార్షికోత్సవ వేడుకలకు కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రధాన అర్చకుడు చుండూరు రామ సుబ్బారావు శర్మ వేడుక ల షెడ్యూల్ ను ప్రకటించారు. 12 న ఉదయం నాలుగు గంటలకు కాకడ హారతి, మహాగణపతి పూజ, పుణ్యాహ వచనం, అయ్యగార్లకు దీక్ష వస్త్రాల బౌకరణ, ఉదయం 9:00 కు నవగ్రహ మంటపం ఆరాధన,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం శాస్త్ర ప్రకారంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు రామసుబ్బారావు శర్మ వెల్లడించారు. మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాద వితరణ భక్తులకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వేడుకలకు శిరిడి సాయిబాబా భక్తులు హాజరై బాబా కార్యక్రమాలు తిలకించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ అర్చకులు బెల్లంకొండ ఈశ్వరానంద శర్మ, మారెళ్ళపూడి సతీష్ శర్మ, వింజమూరి రవిశర్మ లు కోరారు. ఈ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చక బృందం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా దేవాలయ కమిటీ, శ్రీ సాయి భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన ఇందిరమ్మ ఇళ్ల బాధితుడు



అయిజ, ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు, మడిగుంత కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇళ్ల అర్హత కలిగిన బాధితుడు చాకలి రాజగోపాల్ శనివారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాల నర్సింహులు మర్యాదపూర్వకంగా కలిసి సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అర్హత ఉన్నా దక్కని లబ్ధి గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందలేదని, ఇల్లు కట్టుకోవడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికారుల నుండి ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని రాజగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదనైన తనకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశం కల్పించి, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయాన్ని అందేలా చూడాలని వైస్ ఛైర్మన్‌ను వేడుకున్నారు. బాధితుడు వినతిపై వైస్ ఛైర్మన్ మాల నర్సింహులు సానుకూలంగా స్పందిస్తూ అర్హత కలిగిన ప్రతి పేదవానికి న్యాయం జరిగేలా చూస్తామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్త్రీ విద్యకు ప్రధాన్యతనిచ్చిన తొలి సంస్కర్త పూలే:జిల్లా కలెక్టర్




వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్11(ప్రజాదర్బార్) విద్య గొప్పతనాన్ని ఆనాడే తెలియజేసిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మహాత్మ జ్యోతి బాపూలె జయంతి సందర్భం గా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. శనివారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి బా పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతుందని, ఆయన సామాజిక సంస్కర్తగా, సమానత్వానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,బి సి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, రవికుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతోత్సవాలు



ప్రజా దర్బార్ /తిరుమలగిరి ఏప్రిల్ 11 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ చౌరస్తాలో జ్యోతిరావు పూలే జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగారం సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గోవిందరావు పూలే చిన్నబాయి దంపతుల ఎంతో జన్మించారు నాటు సమాజ కట్టుబాట్లకు తగినట్లుగా 13 ఏళ్లకే ఆయనకు 9 ఏళ్ల సావిత్రిబాయి తో పెళ్లి అయింది కుల వివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం శ్రీ విద్యను ప్రోత్సహిస్తూ పోరాడరాయణం అణగారిన వర్గాల అభ్యున్నతికి సత్యశోధక్ సమాజ్ ని స్థాపించారు ఇది కుల వివక్షతను ప్రశ్నిస్తూ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది స్త్రీ విద్య కొరకు దేశంలోనే మొదటిసారి పూణేలో 1848లో బాలికల పాఠశాలను స్థాపించారు అంతేకాకుండా రైతులు మహిళలు కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించారు వితంతు పునర్వివాహాలను సమర్థించడంతోపాటు అనాథల కోసం ఆశ్రమాలను స్థాపించారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ చేను శ్రీనివాస్ భక్తుల శ్రీనివాస్ కందుకూరి ప్రవీణ్ పులిమామిడి బిక్షం సోమన్న తదితరులు పాల్గొన్నారు


# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో 200 వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్ ) మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోగల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్. బురాన్ , అధ్యాపకులు ,విద్యార్థులు, మరియు ఇతర కళాశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలం ఎంఈఓ ఆనంద్ కుమార్ పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనాన్ని అతని జీవిత చరిత్రను, విద్యకు,ఆయన చేసినటువంటి సేవలను విద్యార్థులకు తెలియజేశారు .విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ మాట్లాడుతూ.. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి. ఆయన జీవితం, ఆలోచనలు, చేసిన సేవలను గుర్తు చేసుకునే గొప్ప రోజు. మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వానికి శ్రమించిన మహాత్ముడు . కులవ్యూహం, అశ్రద్ధలు, అబలలపై దురాచారాలను వ్యతిరేకిస్తూ జీవితాంతం పోరాడారు. స్త్రీ విద్యా ఉద్యమ పితామహుడు భార్య సావిత్రీబాయిని తొలి ఉపాధ్యాయురాలిగా చేసి, మహిళల కోసం పాఠశాలలు ప్రారంభించాడు. సత్యశోధక సమాజం స్థాపకులు (1873) ఇది సామాజిక విప్లవానికి పునాది వేసింది. దీనివల్ల అణగారిన వర్గాలకు ఓ వేదిక ఏర్పడింది. గులాం గిరి రచన ద్వారా బానిసత్వం వ్యతిరేకించి, సామాజిక స్వేచ్ఛ గురించి రచించిన అద్భుత సాహిత్యం. కర్షకుల సంక్షేమానికి 'శేత్కార్యాచా ఆసుద' అనే గ్రంథం ద్వారా రైతుల హక్కులు, సమస్యలు విపులంగా చెప్పారు. మతంపై విమర్శ, అంధవిశ్వాసాలపై పోరాటం వేద ధర్మం పేరుతో జరిగే దురాచారాలను తీవ్రంగా ఖండించారు. అణగారిన వర్గాల హక్కులకు గళమెత్తిన నాయకుడు ఆయన ప్రభావం తర్వాతి దశలో అంబేద్కర్ వంటి మహానుభావులకు మార్గదర్శిగా నిలిచింది. సమాజంలో మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు... ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్,ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, అధ్యాపక బృందం మరియు ఇతర కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి -టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులను సన్మానించిన సర్వోత్తమ్ రెడ్డి




సూర్యాపేట/ప్రజాదర్బార్, ఏప్రిల్ 11: జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక కృష్ణానగర్ కాలనీలో గల వైట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు, నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అవసరమని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందజేయాలని కోరారు. గతంలో ఒక పార్టీకో, ఒక ఇంటికో పరితమైన మీడియా సంస్థలు నేడు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టుగా కొనసాగుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం నేడు ప్రమాదంలో పడిందని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలైన ఇండ్లు,హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో గతంలో స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించి, ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు మీద భవనాన్ని నిర్మించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయిబాబా, జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, దోసపాటి అజయ్ గౌడ్, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, సభ్యులు ఎల్. నాగరాజు, ఏ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ గా సుల్తానాబాద్ చెరువు... తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## - జీవో నంబర్ 170 ద్వారా రూ.8.77 కోట్లు మంజూరు- ఫలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కృషి.

సుల్తానాబాద్, ఏప్రిల్ -11(ప్రజా ధర్బార్) : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. గత ప్రభుత్వ హయాంలో సుల్తానాబాద్ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని ఊర చెరువుకు ఎట్టకేలకు మహర్దశ లభించింది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఇచ్చిన మాట ప్రకారం ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేసేందుకు రూ. 8 కోట్ల 77 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఈ. శ్రీధర్ జీవో 170 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ, చాలా కాలంగా ఊర చెరువును అభివృద్ధి చేస్తామని గతంలోని పాలకులు మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకున్నారని, దీంతో రాను రాను చెరువు కట్టకు బుంగలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితికి ఏర్పడిందని, సాగునీటి స్థిరీకరణ కూడా కుంటుపడిందని,రైతులు చాలాకాలంగా ఇబ్బందులు పడుతూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీ మేరకు చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో కృషిచేసి నిధులు మంజూరు చేయించడం జరిగిందని వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల,ఆహార ఓ పౌర సరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,జిల్లా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సుల్తానాబాద్, సుగ్లాంపల్లె, కందునూరుపల్లె తో పాటు చెరువు కింద పంట పొలాలు సాగు చేసే వివిధ గ్రామాల రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. చెరువు కట్ట ఆధునికరణ వల్ల సాగునీటి స్థిరీకరణతో పాటు సుల్తానాబాద్ పట్టణంలో బావుల్లో సైతం నీటి నిలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు సుల్తానాబాద్ ప్రాంత ప్రజలు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు విజయరమణ రావు కు ధన్యవాదాలు తెలిపారు.

# పారదర్శకంగా రేషన్ బియ్యం పంపిణీ

తిర్యాణి, ప్రజాదర్బార్ 11రేషన్ బియ్యం పంపిణీనిలో ఎలాంటి లోపాలు లేకుండా, పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తిర్యాణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్ అన్నారు. పంగిడ మాదర గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీని పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 723 రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయగా, పంగిడ మాదర పరిధిలోని మరకగూడ, మందగూడ, భీమ్జిగూడ గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై తమకు కేటాయించిన బియ్యాన్ని స్వీకరించారు. గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం రాధా, సర్పంచ్ ఆత్రం కౌసల్య, సేల్స్ మెన్ కల్లాబాయి, ఆత్రం బుదుబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే

## మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు

మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 11: (ప్రజా దర్బార్ )బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు స్పష్టం చేశారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎం. గంగాధర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో కలిసి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధిక భూపతి రాజు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్యనే శక్తివంతమైన ఆయుధంగా భావించిన మహనీయుడు పూలే అని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు స్థాపించడం, స్త్రీ విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడడం, వితంతు పునర్వివాహానికి నాంది పలకడం వంటి అనేక సామాజిక సంస్కరణలు చేపట్టారని వివరించారు. గౌతమ బుద్ధుడు మొదటి సామాజిక విప్లవకారుడిగా, తరువాత కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్తగా అవతరించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి విద్య అత్యవసరమని ముందుగానే గుర్తించి దానికి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పూలే దంపతులు తమ జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశారని కొనియాడారు. పూలే తన భార్యకు విద్యాబుద్ధులు నేర్పించి,



సావిత్రిబాయి పూలేను భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిపారని తెలిపారు. ఆమె స్ఫూర్తితోనే నేటి మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఎందరో మహానుభావులు మహాత్మ జ్యోతిబా పూలేను తమ గురువుగా భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు హరిత, అరుణ, శివరామకృష్ణ, సంపత్, నర్సింలు, నాయకులు భూపతి రాజ్, సయ్యద్ ఉమర్, వెంకటనారాయణ, సిద్ధిరాములు, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

## - మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా

## నిర్వహణ:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి కలెక్టర్ జ్యోతి వెలిగించి,పుష్పాంజలి ఘటించి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ,మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. అనంతరం డీసీపీ రాజ మహేంద్ర నాయక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, అధికారులు,కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్ర మంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు,ఏబీసీడీఓ రవీందర్,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య గౌడ్,పండుగ హరీశ్,చిర్రా వీరస్వామి,పద్మశాలి సంఘం జిల్లా



అధ్యక్షులు వేముల బాలరాజు,యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య,గంటె ఉపేందర్ యాదవ్,సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ,విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి,కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్,రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు,విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి,నరసింహ చారి,టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద,బీసీ జేఏసీ కో - కన్వీనర్ మంగళంపల్లి రాజు,కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్య గౌడ్,దిశ సభ్యులు బక్క శ్రీనివాస్,బీసీ వసతి గృహాల అధికారులు, బీసీ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

## మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ ప్రతినిధి,ఏప్రిల్ 11: (ప్రజా దర్బార్ )పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్ చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

## ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

వరంగల్ ప్రజాదర్బార్ ఎప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్ వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రజాప్రతినిధులు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన సమాజ సంస్కరణల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, మహాత్మా పూలే ఆశయాలను సాధించేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు



చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ఆదనవు కలెక్టర్లు రవి, వై వి గణేష్, సంధ్యారాణి, డిబిసిడివోలు పుష్పలత, నర్సింహ, జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం....

## మందుల నియంత్రణపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్




వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 11 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం మందుల నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేతంపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తవాడలోని కెమిస్ట్ భవన్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పోచమ్మ మైదానం కూడలి వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ఔషధ విక్రేతలు ప్లే కార్డులు చేతబూని "మందులు వద్దు -- జీవితం ముద్దు", "డాక్టర్ సలహాతోనే మందులు వాడండి", "లైసెన్స్ ఉన్న మెడికల్ షాపుల నుంచే మందులు కొనాలి", "నకిలీ మందులను అరికట్టాలి" వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నాణ్యమైన మందుల వినియోగం కీలకమని పేర్కొన్నారు. అనుమతి లేకుండా మందుల విక్రయం, నకిలీ మందుల తయారీ మరియు పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందులు వినియోగించాలని సూచించారు. అలాగే నకిలీ మందులపై ఎలాంటి సమాచారం ఉన్నా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 1800 599 6969 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు,వైద్యులు, ఫార్మసిస్టులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఔషధ విక్రేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శరీరానికే.. మనసుకు కాదు

## చేవెళ్లలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ




చేవెళ్ల,ఏప్రిల్ 11(ప్రజాదర్బార్ ): అంగవైకల్యం శరీరానికే గాని మనసుకు కాదని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ~లూ×వీజూ సంస్థ ద్వారా అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరై పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అడ్డుగా ఫ్లెక్సీలు భద్రతపై ముప్పు

## --అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం-- ఫ్లెక్సీలతో అంతరాయం అత్యవసర సేవలకు ఆటంకం, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




జగిత్యాల, ఏప్రిల్ 11,(ప్రజాధర్బార్) జగిత్యాల పట్టణంలో ప్రజల భద్రతను కాపాడేందుకు కీలకంగా పనిచేసే కంట్రోల్ రూమ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈ కంట్రోల్ రూమ్ ప్రాంతం అత్యంత ప్రాధాన్యత కలిగినది కావడంతో, అక్కడ ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే అనుమతి ఉన్న లేకున్న ఏర్పాటు చేసిన పెద్ద పరిమాణంలోని ఫ్లెక్సీలు కంట్రోల్ రూమ్‌కు అడ్డుగా ఉండటంతో దృశ్యమానతకు అంతరాయం కలుగుతోంది. ప్రత్యేకించి అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ సిబ్బంది త్వరితగతిన స్పందించాల్సిన సందర్భాల్లో ఈ ఫ్లెక్సీలు ఒక పెద్ద అడ్డంకిగా మారే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో వెలుతురు తక్కువగా ఉండే సమయంలో ఈ ఫ్లెక్సీలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయని, వాహనదారులు రోడ్డు పరిస్థితులను సరిగా అంచనా వేయలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయాల్లో కూడా ఈ ఫ్లెక్సీల వల్ల మార్గదర్శక సూచనలు కనిపించక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇంత ముఖ్యమైన ప్రాంతంలో ఫ్లెక్సీలు ఎలా ఏర్పాటు చేశారన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులు ఈ అంశంపై ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించి ఉన్న ప్రదేశంలో ఇలాంటి నిర్లక్ష్యం అసహనానికి గురిచేస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు కంట్రోల్ రూమ్ చుట్టుపక్కల ప్రాంతాన్ని పూర్తిగా స్వచ్ఛంగా, అడ్డంకులు లేకుండా ఉంచాలని కోరుతున్నారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజా భద్రతకు సంబంధించిన ప్రాంతాల్లో ఎటువంటి ప్రకటనలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నా కఠిన




నిబంధనలు అమలు చేయాలని సూచిస్తున్నారు. ఈ ఘటన స్థానిక పాలన వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెడుతుండగా, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారు. ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యంగా తీసుకుని, కంట్రోల్ రూమ్ కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపడితేనే ఇలాంటి సమస్యలు నివారించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మల్లాపూర్ లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

- నాచారం, ఏప్రిల్ 11( ప్రజాదర్బార్ ) మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... పూలే జీవితమంతా సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలను తొలగించేందుకు అంకితం అయ్యారు. ముఖ్యంగా మహిళల విద్య మరియు బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమైనదని అన్నారు. మహనీయుడైన జ్యోతిబా పూలే జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని జ్యోతిబా పూలే సేవలను స్మరించుకున్నారు.



# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

చేవెళ్ల, ఏప్రిల్ 11(ప్రజాదర్బార్ ): మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 136వ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ ఆధ్వర్యంలో చేవెళ్లలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ, సమాజంలో కులవివక్ష, అసమానతల నిర్మూలనకు జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని అన్నారు. ఆయన భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహనీయుల ఆలోచనలు నేటి తరానికి మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. యువత మహనీయుల అడుగుజాడల్లో నడిచి సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షుడు మాచన్‌పల్లి రామస్వామి, మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు కడమంచి ఆనంద్, మల్లేష్, అంబేద్కర్ సంఘం సభ్యులు సున్నపు రమేష్, రవీందర్, సామెల్, షరీఫ్, నాయకులు ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, విద్య, న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ఏప్రిల్ 11: ప్రజాదర్బార్ ప్రతినిధి: మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల కోసం సతీమణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజాన్ని స్థాపించారని గుర్తు చేశారు. ఒక మహానుభావుడిని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు. ప్రధాని మోదీ కూడా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళిక రూపొందించకుండా మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కార్పొరేటర్లు జ్యోతి మురళి, మల్లేష్ యాదవ్, బెల్లాల్ శశాంక్, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్, ఏప్రిల్-11 (ప్రజా ధర్బార్):హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పురపాలక సంఘం లో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పట్టణంలోని ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్



ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరవెల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌కు సన్మానం -- సంగారెడ్డిలో క్యాష్ అవార్డ్ ప్రదానం



వట్పల్లి, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు ఎన్ఎమ్ఎమ్ఎస్ (టీవీమీ) అటెండెన్స్ అప్లోడ్ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేసినందుకు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డిలో నిర్వహించనున్న క్యాష్ అవార్డ్ మరియు సన్మాన కార్యక్రమంలో ఆయనకు ప్రత్యేక సన్మానం అందజేయనున్నారు. విధి పట్ల నిబద్ధత, సమయపాలనతో పాటు గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో చూపిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నర్సింలు చేసిన సేవలు ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "నిబద్ధతతో చేసిన పని చిన్నదైనా, దాని ప్రభావం సమాజంపై గొప్పదిగా ఉంటుంది; కృషిని గౌరవించడం సేవాస్ఫూర్తికి నిజమైన గుర్తింపు" అని అన్నారు. ఈ సన్మానం ఇతర సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపి, గ్రామస్థాయిలో సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు ప్రేరణ కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముత్తారంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ముత్తారం,ఏప్రిల్11(ప్రజాదర్బార్)మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ముత్తారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్,ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్,మండల బీసీ సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య,ఏఎంసీ మాజీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యను అందించి వారి అభివృద్ధికి పునాదులు వేసిన గొప్ప సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడమే పూలేకు మనం ఇచ్చే నిజమైన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పింగళి మౌనిక సురేందర్,నాయకులు పింగళి యుగంధర్ రెడ్డి,పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు గట్టు రమేష్,చొప్పరి శివరాజం,బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాల అమలు మండలంలో 2500నూతన రేషన్ కార్డులు మంజూరు

## - ఒకే రోజు 452 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ - 400 మంది కి రెండేళ్ల కాలంలో వారసత్వ పట్టాల పంపిణీ - ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో మండల వ్యాప్తంగా 675 మందికి లబ్ధి - నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు - నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

బుర్గంపహాడ్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 11 ప్రజా ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలులో ఇప్పటికే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, చేపట్టామని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో తానే నియోజకవర్గ శాసన సభ్యులుగా ఉన్నానని నాడు వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించామని గుర్తు చేశారు. గత పది ఏళ్లలో పేదవాడికి కనీసం ఒక ఇల్లు నిర్మించని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. నేడు మొదటి విడతలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు చేయించామని, మండల వ్యాప్తంగా 675 ఇల్లు మంజూరు చేయించానని అన్నారు, ఇప్పటికే 90 శాతం ఇల్లు పూర్తి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. గత పదిలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయని చేతకాని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కేవలం బూర్గం పహాడ్ మండలంలోని 2500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని సుమారు 15 వేల మంది కి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందుతున్నాయని పేర్కొన్నారు. భూభారతి లో భాగంగా ఇప్పటికే పట్టా యజమాని చనిపోతే వారసత్వం కింద 400 మంది కి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించామని అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇప్పటివరకు 452 మంది కి పంపిణీ చేశామని అన్నారు. అనంతరం 52మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు తలపురెడ్డి నాగేశ్వరి, నీరుడు రమణల ఇళ్లను ప్రారంభించారు. పూర్తిస్థాయిలో 5 లక్షల రూపాయలు బిల్లులు పడ్డాయని అడిగి తెలుసుకున్నారు. తమకు ఇల్లు మంజూరు చేసి




నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపిడిఓ జమలారెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,పశువైద్య అధికారి ఠాగూర్, మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజు, మండల హౌసింగ్ శాఖ అధికారి ఉదయ్ కిరణ్,సిడిపిఓ రేవతి, సర్పంచ్ లు బాదం వెంకటేశ్వర రెడ్డి,బాబోయ్ పద్మ,గుండి బాబురావు,శర్ప నాగమణి,మంగమ్మ, కిషోర్, సరోజ ,స్థానిక ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి,కాటం వెంకట్రామిరెడ్డి,పూలపల్లి సుధాకర్ రెడ్డి, చల్లా వెంకటనారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ నిమ్మల హరీష్ యాదవ్,పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము,కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి,తిరుపతి చంటి, బెల్లం కొండ రామారావు, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్ రావు, రహీం ఖాన్, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి,చెంచలపు శ్రీనివాస్ రావు,చిప్పా రాజు,చిర్ర నాని, ఆర్పీ, రాజు, దాసరి సాంబ,బోనం నాగిరెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఇంటర్ ఫలితాలు

## వాట్సాప్‌లో ఇంటర్మీడియట్ ఫలితాలు-మీసేవ సరికొత్త సేవ

కొత్తూరు, ఎప్రిల్ 11 (ప్రజా దర్బార్): తెలంగాణలో మీసేవ సేవలు ఇప్పుడు వాట్సాప్ ద్వారా మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం దాదాపు 580 ప్రభుత్వ సేవలను ప్రజలు తమ మొబైల్‌లోనే పొందే అవకాశం కల్పించారు. ఇది డిజిటల్ సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇది మరింత శుభవార్తగా నిలిచింది. నేటి నుంచి విద్యార్థులు తమ ఇంటర్ పరీక్ష ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇకపై వెబ్‌సైట్‌లలో లాగిన్ అవ్వాల్సిన అవసరం లేకుండా, మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా ఫలితాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు 8096958096 నంబర్‌ను "మీ సేవ తెలంగాణ"గా సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో "హాయ్ " అని పంపితే చాట్‌బాట్ ప్రారంభమవుతుంది. తర్వాత "బిఅయియి ఎక్సమ్ రిజల్ట్ " ఎంపిక చేసి, తమ రోల్ నంబర్, సంవత్సరం మరియు స్ట్రీమ్ వివరాలు నమోదు చేస్తే వెంటనే ఫలితాలు వాట్సాప్‌లో అందుతాయి.




# పూలే దంపతుల విగ్రహాలకు మాదిగ జేఏసీ నాయకులనివాళి



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ కార్యాలయ ఆవరణలో సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతిని శనివారం తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకన్నారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ మాట్లాడుతూ సమాజంలోని అస్పృశతను, అంటరానితనా న్ని,రూపు మాపి అందరికీ చదువు అందాలనే ఉద్దేశంతో తన సొంత డబ్బులతో ఎన్నో పాఠశాల నిర్మించి సమాజంలోని అంటరాని కులాలకు విద్యా అందించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ముఖ్యంగా స్త్రీలకు విద్యతోపాటు అన్ని రంగాలలో సమానత్వం ఉండాల్సిందేనని పోరా డిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాందాస్ మాదిగ, ఏజెన్సీషెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మోతె రాజన్న, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సంపేర్ల అడెల్లు, మాదిగ జేఏసీ జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, ఆదివాసి కొలం సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొడప సోనేరావు, మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కత్తి గంగాధర్, బట్టు మహేందర్, జిల్లా దళిత సంఘం నాయకులు వాగ్మారే చందు, పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులు

కోదాడ,ఏప్రిల్ 11( ప్రజా దర్బార్): సామాజిక వేత్తగా, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. పూలే జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నిర్వహణ కమిటీ కన్వీనర్ పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు లు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పు ,అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహిళోద్ధరణకు ఆయన చేసిన సేవలను స్మరించారు. పూలే ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ ప్రసాద్, ఏపూరి రాజు మాదిగ, చింతాబాబు మాదిగ, సైదా నాయక్, వాల్యా నాయక్,



చైతన్య నాయక్,రాజు నాయక్, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, సంగిశెట్టి గోపాల్, గుండు పంగు రమేష్, పిడతల శ్రీను, చింతలపాటి శ్రీను, కాంపాటి శ్రీను, బాగ్దాద్, పంది తిరపయ్య, భాజాన్,మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బి సి, ఎస్ సి, ఎస్ టి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చౌదరిగూడలో మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఆఫీజ్




చౌదరిగూడ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్) మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు. జిల్లెడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహనీయులు మహాత్మా జ్యోతి రావు ఫులే జయంతి వేడుకలను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహణలో పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు మాట్లాడుతూ (1827–1890) మహారాష్ట్రకు చెందిన ఒక సామాజిక వర్గా భారతీయ సంఘ సంస్కర్త, మేధావి మరియు ఆయన విద్య మహిళల హక్కుల కోసం అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఆయన తన భార్య సావిత్రిబాయి ఫూలేతోకలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని అన్నారు. ఈ క్రమంలో ఆయన సతి మని సావిత్రి భాయ్ అగ్ర వర్ణాల కుల వివక్షకు గురవ్వరు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. మహాత్మా ఫూలే కృషిలోని విద్యా సంస్కరణ విముక్తికి విద్యే కీలకమని ఆయన విశ్వసించారు. సామాజిక కట్టుబాట్లను బద్దలు కొడుతూ బాలికలు అంటరానివారి కోసం పాఠశాలలను స్థాపించారు. సామాజిక న్యాయం మరియు సమానత్వం: కుల వ్యవస్థను బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ సామాజిక సమానత్వాన్ని సమర్థించేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సమాజం)ను స్థాపించారు. మహిళా సాధికారత స్త్రీవాద మార్గదర్శకుడిగా పేరుగాంచిన ఆయన మహిళల హక్కుల కోసం పోరాడారు, వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు. మరియు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు ఈ క్రమంలో తరచుగా తన భార్య సావిత్రిబాయితో కలిసి పనిచేశారు. సాహిత్య కృషి నిమ్న కులాల వారి దోపిడీని బహిర్గతం చేయడానికి 1873లో గులాంగిరి(బానిసత్వం) శేత్కార్యచా అసూద్ (రైతు కొరడా) మరియు తృతీయ రత్న వంటి ప్రభావవంతమైన రచనలను రచించారు. "మహాత్మా" బిరుదు ఆయన అవిశ్రాంత కృషిని గౌరవిస్తూ తోటి సంఘ సంస్కర్త అయిన విఠల్‌రావు కృష్ణజీ వందేకర్ 1888లో ఆయనకు మహాత్మా (గొప్ప ఆత్మ) అనే బిరుదును ప్రదానం చేశారు. భారతదేశంలో సాంఘిక విప్లవ నాయకుడిగా ఫూలే గుర్తింపు పొందారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి భవిష్యత్ నాయకులను ఆయన ఎంతగానో ప్రభావితం చేశారు. మానవాళికి ఆయన చేసిన సేవలకు గౌరవసూచకంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఆ మహనీయుని జయంతిని ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మోహన చారి సర్పంచులు దేవి రామ్ చరణ్ రవి ఉప్ప సర్పంచులు శేఖర్ నర్సింహులు మాజీ ఎంపీటీసీ లు రాములు మణయ్య మాజీ పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ మల్లేష్ ఆంజనేయులు శివ రాజు రాంరెడ్డి వెంకటేష్ భాస్కర్ గౌడ్ వినోద్ శేఖర్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం వైపు పోరాటం కొనసాగించాలి

## కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 11,జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మా కార్యాలయం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడా ఐలయ్య గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో అంటరానితనం భారతదేశంలో సత్యశోధ స్థాపించి సామాజిక సంస్కరణ సమాజ సేవ మానవ గౌరవాన్ని పెంచే విధంగా ప్రయత్నించిందని అన్నారు విద్యనే మానవుని పెరుగుదలకు కృషి ఉంటుందని మహిళా విద్య కోసం తన భార్యను సావిత్రిబాయిని ఉపాధ్యాయురాలుగా మార్చి విద్యను అందించారు అట్టడుగు వర్గాలను అన్నగారిన వర్గాలను ఐక్యపరిచి సంఘసంస్కరణ కోసం ధైర్యంగా పోరాటం చేశారు వెనుకబడిన కులాలు మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేసి బీసీ రాజ్యాధికారం వైపు పోరాడాలని పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగలను జరిపి రిజర్వేషన్ కోసం కేంద్రానికి పంపితే బిజెపి నాటకం ఆడుతుందని దానిపైన బీసీలందరూ ఏకమై పోరాడి రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు నల్గొండ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ బీసీ నాయకుడు పోశెట్టి గౌడు రాములు దరిపెల్లి యాదగిరి గణేష్ గౌడ్ మహిళా నాయకులు మంగ సిహెచ్ లక్ష్మీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు,

# మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలను సాధిద్దాం

## కొత్తూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్

## -జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు



కొత్తూరు, ఎప్రిల్ 11 (ప్రజా దర్బార్): సమ సమాజ సమానత్వం కోసం పోరాడిన పోరాటయోధుడు, విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన కృషివలుడు, నిరంతరం బహుజనుల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే 200 వ జయంతి పురస్కరించుకొని జయంతి వేడుకలు కొత్తూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ బా తుక లావణ్య యాదవ్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య యాదవ్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను పోగొట్టడానికి నిరంతరం కృషి చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయాలను సాధించే విధంగా మనమందరం కూడా ప్రయత్నం చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రవీందర్,బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,నాయకులు పిర్లగూడెం గోపాల్ గౌడ్,జండగూడెం శ్రీనివాస్ గౌడ్,బ్యాగరి యాదయ్య,కర్రోల లక్ష్మయ్య,జోగు బాలరాజ్,రవి నాయక్,సాకలి సుధాకర్,బండి శ్రవణ్ కుమార్ యాదవ్,బాలు గౌడ్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జ్యోతిరావు పూలే సాధారణ బీసీ కుటుంబంలో జన్మించి బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్,చిల్కమర్రి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గోవిందు నాయక్,తీగాపూర్ ఆంజనేయులు,నాయకులు తోట మహేందర్,జనిగ శివ,నరసింహ గౌడ్, కొండారెడ్డి సుమన్,హసేన్,తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి వేడుకలు




- నాచారం, ఏప్రిల్ 11( ప్రజాదర్బార్ ) సామాజిక సంస్కరణలకు మార్గ దర్శకుడు విద్యోద్యమానికి ఆద్యుడు... సమానత్వనికి ప్రతీక, విద్యకు మార్గ దర్శకుడు మహాత్మా జ్యోతి రావు పూలె 119 వ జయంతి వేడుకలు నాచారం లో శనివారం ఘనంగా నిర్వహించారు. నాచారం లోని అన్ని పార్టీ ల నేతలు పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మేకల ముత్యంరెడ్డి, చిల్లా అశోక్ ముదిరాజ్, రాంబాబు, దేవులపల్లి యాదగిరి, మేడల మల్లిఖార్జున్ గౌడ్,అశ్వథామ రెడ్డి, పోతగాని గోపాల్ గౌడ్, గౌడెల్లి రామ కృష్ణ, అంజి మాదిగ, మల్లెల నర్సింగరావు, రాగిరి మోహన్ రెడ్డి, రాజబాబు, డా. రమేష్, ఆశు, అన్వర్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట – అంగన్వాడీ బాట

## ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం కృషి

### - జంక్ ఫుడ్‌కు స్వస్తి ఇంటి వంటకే ప్రాధాన్యం - ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క








ములుగు జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11(ప్రజాదర్బార్): "అమ్మ మాట – అంగన్వాడీ బాట"తోనే ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించడం జరుగుతుందని,జంక్ ఫుడ్‌కు స్వస్తి చెప్తూ ఇంటి వంటకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని ఐ లవ్ ములుగు థీమ్ వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ములుగు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్, పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించి పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ఐసీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' (పోషకాహార మాసోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు 15 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ అవగా హన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. పోషకాహార లోపంపై మనం భుజించే ఆహారంలో పోషక విలువలు తగ్గడం, కల్తీ ఆహారం, జంక్ ఫుడ్ తినడం అలవాట్ల వలన చిన్న వయసులోనే పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని,బయట దొరికే జంక్ ఫుడ్ పిల్లలకు విషంతో సమానమని, తల్లులు తమ చేతులతో వండిన నాణ్యమైన ఆహారాన్నే పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీలు బాలిం తలు రోడ్ల మీద దొరికే ఆహారాన్ని కాకుండా, ఎలాంటి పురుగుమందులు లేని, కల్తీ లేని పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పిల్లలకు చిన్న వయసులోనే సెల్ ఫోన్లు అలవాటు చేయడం వల్ల వారి కంటి చూపు దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం కుంటుపడుతుందని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు."అమ్మ మాట – అంగన్వాడీ బాట" అనే నినాదంతో ప్రతి అంగన్వాడీ సెంటర్ ద్వారా నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా నిత్యం వివిధ సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడం కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద, ప్రయాణికుల దృష్ట్యా పాత బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులు చిన్నపిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకే నీటిని వినియోగించుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్, డిడబ్ల్యుఓ ప్రేమలత, సిడిపిఓ శిరీష, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం..!

### - సమ్మె నోటీస్ ఇచ్చి నెలరోజులు గడచిన ప్రభుత్వం నుండి స్పందన కరువు.-ఆర్టీసీ కార్మికులకు డిఏ పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు.-ఎంపీ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జెఏసి ఆర్టీసీ చైర్మన్



హుస్నాబాద్, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్) రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 2.1 డిఏ పెంచినందుకు ఆర్టీసీ జేఏసీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని, అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ రెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడానికి యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ప్రధాన డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉద్యోగ భద్రత కల్పించాలని, 2021 పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా రిటైర్డ్ అయిన ఉద్యోగులు 2017 కు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచామని వారన్నారు. వీటిపై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదని ఇప్పటికైనా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను సామరస్యంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏ క్షణంలో అయిన ఆర్టీసీ కార్మికులు మెరుపు సమ్మెకు సిద్ధమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ కే. కొమురయ్య కన్వీనర్ జే. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ సమాజ బాధ్యత: జిల్లా కలెక్టర్




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ఔషధ నియంత్రణ, హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ వినియోగంపై స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రిమ్స్ ఆడిటోరియం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ నియంత్రణ అత్యంత ముఖ్యమైన అంశమని,ముఖ్యంగా 'అల్ప్రాజోలం' వంటి ప్రమాదకరమైన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ విషయంలో కెమిస్ట్‌లు, ఫార్మసిస్ట్‌లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇటువంటి మందులను విక్రయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నపాటి జలుబు, దగ్గుకు నేరుగా యాంటీబయాటిక్స్ వాడకూడదని, షెడ్యూల్ హెచ్, హెచ్1 మందులను డాక్టర్ల సలహా మేరకే తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఏ మందులు పని చేయని పరిస్థితి వస్తుందని వివరించారు. రిమ్స్, మెడికల్ కళాశాల ప్రాంగణాల్లో సింథటిక్ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై నిఘా ఉంచాలని హెచ్‌ఓడీలను ఆదేశించారు. మత్తుకు బానిసైన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు డీ–అడిక్షన్ సెంటర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. అత్యధిక మోతాదులో మందులు వాడటం వల్ల కిడ్నీలు, లివర్ వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. మందుల దుకాణాల్లో క్యూఆర్ కోడ్ విధానం ద్వారా మందుల దుష్ప్రభావాలను తెలుసుకునేలా వినియోగదారులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఔషధ నియంత్రణపై వైద్యులు, ఔషద షాపుల యజమానులతో ప్రతిజ్ఞ చేయించి, సంబంధిత పోస్టర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్ఐ సందీప్, మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, April, 12, 2026

## - ఆరుగురు నిందితులు అరెస్ట్,1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు,6 మొబైల్ ఫోన్లు స్వాధీనం

### - వివరాలు వెల్లడించిన జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్






నల్లగొండ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్) అర్ధరాత్రి ఆగి ఉన్న వాహనాలు లక్ష్యంగా డీజిల్ దొంగతనాల కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. నిందితుల వద్ద నుండి 1000 లీటర్ల డీజిల్,రెండు డీసీఎం వాహనాలు,6 మొబైల్ ఫోన్లు, వడ్లపట్టాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పి రమేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు, ఇతర హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు, ట్రక్కులు ఇతర భారీ వాహనాల నుండి వరుసగా డీజిల్ దొంగతనాలు జరుగుతున్న ఘటనలు ఇటీవల ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ ఘటనలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీజిల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,చిట్యాల సిఐ నాగరాజు, పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,హైవేలు,అనుమానాస్పద ప్రాంతాల్లో గస్తీ పెంచడం జరిగింది. ఈ నెల 10న రాత్రి సమయంలో చిట్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన ఒక డీసీఎం వాహనాన్ని గమనించి తనిఖీ చేయగా, వడ్లపట్టాల చాటున డీజిల్ తో నిండిన క్యాన్లు దాచిపెట్టినట్లు గుర్తించారు. మొత్తం సుమారు 400 లీటర్ల డీజిల్ అక్కడ లభించింది. అందులో ఉన్న డ్రైవర్ బాలకృష్ణను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా హైవేపై ఆగి ఉన్న గుర్తు తెలియని లారీల నుండి డీజిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రమేష్ మాట్లాడుతూ నిందితులు ముందుగా హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు మరియు ఇతర వాహనాలను లక్ష్యంగా ఎంచుకుంటారు. వాహనాల డ్రైవర్లు నిద్రలో ఉన్న సమయంలో, వాహనంలోని డీజిల్ ట్యాంకులను తెరిచి డీజిల్‌ను దొంగిలించి ఆ డీజిల్‌ను తమ వాహనా ల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్యాంకుల్లో నింపుకుంటారు. ఆ తర్వాత ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుండి త్వరగా వెళ్లిపోతారు. హైవేలపై ప్రయాణించే ప్రజలు మరియు వాహనదారులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా డీజిల్ దొంగతనాలు గమనించిన వెంటనే డయల్-100 ద్వారా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కేసులోని ముఠా సభ్యులను నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన,నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ లు ఎమ్.జితేంధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్.ఐ రవి కుమార్, ఎస్ఐలు విజయ్ కుమార్, మధు, సతీష్ వర్మ, సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, వహీద్ పాషా, శ్రీను, కానిస్టేబుల్స్, అస్రర్ దస్తగిరి , సాయికుమార్, జునేద్ , శివరాజు, నరేశ్ మరియు ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎ.పి. ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.

## డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాలు ముగింపు-మెడికల్ కాలేజీలో ఫ్లాష్ మాబ్-ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన-వైద్య కళాశాల పనుల పరిశీలన





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -11, ప్రజాదర్బార్ ప్రతినిధి : డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన లిప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు
ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు. వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 13 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం..

### గిరిజన రైతులకు పట్టాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా..




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పల్సిబి తండాకు చెందిన గిరిజన రైతుల 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో సమస్యను వేగంగా పరిష్కరించి, రైతులకు భూ పట్టాలు అందజేశారు. ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు, సర్వే నంబర్లలో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా పల్సిబి తండాకు చెందిన సుమారు 9 మంది ఎస్టీ రైతులు దశాబ్దకాలంగా పట్టాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో కూడా వారు వెనుకబడ్డారు. రైతులు తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగానే, ఆయన వెంటనే స్పందించి సీసీఎల్ఏ అధికారులతో సమన్వయం చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యవేక్షణలో రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టి సమస్యను కొలిక్కి తెచ్చింది. ఈ పరిష్కారంలో భాగంగా మొత్తం 30 ఎకరాల భూమిని అర్హులైన రైతులకు కేటాయించారు. 9 మంది రైతులకు వారి సాగు విస్తీర్ణం ఆధారంగా 2 నుండి 3 ఎకరాల వరకు పట్టాలు కలెక్టర్ స్వయంగా అందజేశారు. పట్టాలు అందుకున్న రైతులు శనివారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తమ దీర్ఘకాల సమస్యను పరిష్కరించినందుకు ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇందులో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంఆర్ఓ రాజ్‌మోహన్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి..

### - మాజీ మంత్రి జోగు రామన్న..- పులే విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళి

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: కేంద్రం దృష్టి పెట్టి మహాత్మ జ్యోతిబాపూలే దంపతులకు భారతరత్న అందజేయాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు..మహానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని బి సి స్టడీ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జోగు రామన్నఘన నివాళులు అర్పించారు.. పూలే ఆశ సిద్ధాంతం దిశగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాల ని పిలుపునిచ్చారు. మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత రత్న అదించడం లో ముందుకు రాకపోవడం పై మండిపడ్డారు.. తక్షణం వారికీ భారత రత్న అందజేసేలా కేంద్ర ప్రభు త్వం దృష్టి సరించాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. జ్యోతిబాపూలే సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యా విస్తరణకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అసమానతలను తొలగించేందుకు కలిసి పనిచేయాలని జోగు రామన్న పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, గంద్రత్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, సాజితుద్దీన్, దాసరి రమేష్, చందాల రాజన్న, పందిరి భూమన్న, కొండ గణేష్, దమ్మాపాల్, బట్టు సతీష్, లక్ష్మణ్,మౌర్య సురేందర్, కలీం, కరుణ, ఉమామహేశ్వరి, రాజ్ సిద్ధర్, మహేష్,దివిటి రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీలకు మొదట చదువు నందించింది మహాత్మ జ్యోతిబాపూలే

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 11,సంఘసంస్కర్త మహాత్ముడు జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు బీసీ మరియు ఎస్సీ ల ఉపకులాల సంఘ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం ఈ దేశంలో బ్రాహ్మణులకు, క్షత్రియులకు,వైశ్యులకు మాత్రమే చదువుకునే హక్కు ఉండేదని, మిగతా కులాల వారు చదువుకు నిరాకరించబడిందని అలాంటి సమయంలో మాలి (తెలంగాణా లో ముదిరాజ్ ) కుటుంబంలో పుట్టి పూలు అమ్ముకునే కుటుంబం నుండి వచ్చి మిషనరీ పాఠశాలలో చదువును అభ్యసించి ఆ చదువును మొదటగా తన భార్యకు నేర్పించి అక్కడి నుండి కుల మతాలకతీతంగా అందరికీ చదువును నేర్పించడం మొదలుపెట్టిన ఈ దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేనని కొనియాడారు. రాజ్యాంగం రాసినటువంటి మహానుభావుడు అంబేద్కర్ కూడా పూలే గారిని తన గురువుగా పేర్కొనడం వెనకాల పూలే దంపతులు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. నేడు శివాజీ జయంతులను జరుపుకోవడానికి ముఖ్య కారణం శివాజీ చరిత్రను తెలుసుకొని శివాజీ జయంతులను మొదటిసారిగా నిర్వహించింది మహాత్మ జ్యోతిబాపూలే గారేనని ఇలాంటి చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత నేటి యువకుల పైన ఉన్నదని అన్నారు. మతం పేరుతో కులం పేరుతో చేసే రాజకీయాల వెనుకల ఎవరి ప్రయోజనాలు దాగినయో తెలుసుకోకుండా భారత దేశ అభివృద్ధికి ప్రధానమైన వాళ్లు యువకులేనని అలాంటి యువకులు తప్పుదారి పడకుండా వాస్తవ చరిత్రలను తెలుసుకోవాలని అప్పుడే వారి జీవితాలతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది సమానంగా జీవిస్తారని అదే మనం మన పూర్వీకులకు ఇచ్చేటువంటి ఘనమైన నివాళు లని అన్నారు. కింది కులస్తులకు చదువును చెప్పొద్దని రాళ్లతో దాడి చేసినటువంటి బ్రాహ్మణ వర్గానికి మళ్లీ చదువును చెప్పినటువంటి గొప్ప వ్యక్తులు జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే అని వీరి త్యాగం వల్లే నేడు అన్ని కులాలకు చదువు అందిందని కాబట్టి వారిని స్ఫూర్తిగా తీసుకోని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ఎన్ ఎస్ యు ఐ మాజీ కార్యదర్శి సాయి పంతుల, దళిత సంఘం నాయకులు డప్పు రామస్వామి,తొండ వెంకట,తెలంగాణా కళాకారుడు మా పల్లె శంకర్,మహిళా సంఘం అధ్యక్షురాలి హైమావతి, రజిత రజక సంఘం నాయకులు విటల్, రాజు, సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీనివాస్ చారి నగేష్ చారి, యాదవ సంఘం సత్యనారాయణ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, జానకిరామ్ నాయి బ్రాహ్మణ, నరసింహ ముదిరాజ్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, యువజన నాయకులు కీర్తి,సిపిఐ నాయకులు ఇమామ్, నరసయ్య, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు,





## ఎంజీఎం హాస్పిటల్‌లో డీ-అడిక్షన్ సెంటర్ పరిశీలన -- బాధితులకు కౌన్సెలింగ్




వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 11 ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యసనాల నుంచి బయటపడేందుకు రోగులకు అవసరమైన మానసిక బలం అందించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సిపి గారు సూచించారు. అలాగే, డీ-అడిక్షన్ సెంటర్ సేవలను మరింత మెరుగుపరచాలని, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సింగ్ స్టాఫ్ కి నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపర్డెంట్ హరిచంద్ర రెడ్డి, హనుమకొండ డిఎం అండ్ హెచ్ అప్పయ్య, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి, సైకియాట్రిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ అశ్విన్ , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చిరుతపులిని బందించేందుకు బోన్లు ఏర్పాటు చేయాలి.

మల్దకల్ ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్): గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని నే తోని పని గ్రామంలో గత 3 నెలల క్రితం గ్రామ శివారులోని దాదాపు 10 మూగ జీవాలు చిరుతపులి దాడిలో మృతి చెందాయని దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని,వెంటనే గ్రామస్తులకు రక్షణ కల్పిం చాలని నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు తిమ్మప్ప మరియు తిమ్మప్ప నాయక్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వేజ్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ 9న నేతివానిపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు చిరుత పులి సంచరిస్తున్న ప్రదేశంలో సీసీ కెమెరాలు అమర్చగా లేగ దూడపై దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ పుటేజీలో రికార్డు అయ్యాయని,మళ్ళీ ఏప్రిల్ 10 న రాత్రి 10గంటల సమయంలో గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిందని దీంతో ఒక గొర్రె చిరుత దాడిలో మృతి చెందిందని,దీంతో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతు న్నారని తెలిపారు.



# జిల్లాలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు..

## పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, నాయకులు..





ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారం. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ఆహ్వానితులను అలరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను గుర్తించి, వాటి నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. విద్య ద్వారానే అంటరానితనం, స్త్రీ పురుష అసమానతలు తొలగిపోతాయని నమ్మిన ఆయన, తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేశారని గుర్తు చేశారు. వారి కృషి ఫలితంగానే నేడు భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విద్య మరియు రిజర్వేషన్ల రూపంలో అనేక ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లు, మత్తు పదార్థాల వంటి అనవసరమైన ఆకర్షణలకు లోనుకాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరుతూ, జైనద్ లో సుమారు 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన జ్యోతిబా పూలే పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని, విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచడం జరిగిందని వివరించారు. మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, సుమారు రెండు వందల ఏళ్ల క్రితం, దేశానికి స్వాతంత్ర్యం రాకముందే సామాజిక అస్పృశ్యతను ఎదురించి, పేద వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని కొనియాడారు. విద్య అనేది కేవలం కొందరికే పరిమితమైన ఆ రోజుల్లో, ప్రతి ఒక్కరికీ విజ్ఞానం అందాలని, సమాజ వికాసం జరగాలని నమ్మిన గొప్ప ఆదర్శమూర్తి పూలే అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. విద్య పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, పేద వర్గాలకు విద్యను అందించడంలో మన వంతు కృషి ఉండాలని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్రను చదవడం లేదా త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే సరిపోదని, వారి ఆలోచనా విధానాన్ని ఎప్పుడైతే మనం ఆచరణలో పెడతామో అప్పుడే సార్థకత లభిస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, ముఖ్యంగా మహిళల పట్ల ఉన్న వివక్షను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు వితంతువుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని, శుభకార్యాలకు కూడా వారిని రానివ్వని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. బీసీ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లాలో త్వరలోనే 'బీసీ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్' నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణాలు లేని సంఘాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తూ, స్థల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేసేలా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సుకుమార్ పెటుకులే పూలే జీవిత చరిత్ర పై రచించి రూపొందించిన ఆడియోసిడిని కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే ఆవిష్కరించి, వివిధ పాఠశాలల విద్యార్థులకు పూలే జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటో, ప్రశంస పత్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు స్థానిక బిసి సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో, భుక్తాపూర్ లోని పూలే కూడలిలో, దస్నాపూర్ లోని బిసి స్టడీ సర్కిల్ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా చిత్రపటాలకు, విగ్రహాలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, కౌన్సిలర్లు శ్రీనివాస్, స్వాతి, కుల సంఘాల నాయకులు దత్తు, సుకుమార్ పెట్కులే, మల్లేష్, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన జ్యోతిరావ్ పూలే చేసిన సేవలు చిరస్మరణీయం,

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,11, సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో, సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లలో మహిళా విద్యా విస్తరణకై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా సూరారం 60 గజాలు, తెలుగు తల్లి నగర్ లలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన జ్యోతిబా పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు చూపిన మార్గంలో నేటి యువత పయనించి విద్యా, సమాన హక్కుల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, కోళ్ల రాజు గౌడ్, ముద్దా మహేష్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, కృష్ణ, నాగరాజ్, నరసింహ, కవిత, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పోలే శ్రీకాంత్, దుండిగల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రభాకర్, యూసుఫ్, ఏవి శేషాచారి, శ్రీనివాస్ రెడ్డి, తారా సింగ్, మంగ, చందు, కరాటే శ్రీను, కోల శ్రీకాంత్, వేణు ముదిరాజ్, కైసర్ బాషా, సాయిరాం రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల చెంతనే మద్యం విక్రయం పంకెనలో జోరుగా బెల్టు దుకాణాల దందా!





(పలిమెల ఏప్రిల్ 11 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం లోని పంకెన గ్రామం లో విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల ప్రాంగణానికి కూత పెడితే వినపడే దూరంలోనే మద్యం ఏరులై పారుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి, అధికారుల కళ్ళు గప్పి పంకెనలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో బెల్టు దుకాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ విక్రయాల వల్ల అటు విద్యార్థులపై చెడు ప్రభావం పడటమే కాకుండా, ఇటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వివరాల్లోకి వెళ్తే... ?గ్రామాల్లో బెల్టు దుకాణాల నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతున్నా, పంకెనలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ముఖ్యంగా స్కూలుకు అతి సమీపంలోనే ఈ దుకాణాలు వెలియడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలకు వెళ్లే దారిలోనే మద్యం విక్రయాలు జరుగుతుండటంతో విద్యార్థులు అసభ్యకర వాతావరణాన్ని చూడాల్సి వస్తోంది. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు అసంబద్ధంగా ప్రవర్తిస్తూ విద్యార్థులను భయాందోళనకు గురిచేసే అవకాశం ఉంది.నిబంధనల ఉల్లంఘన: దేవాలయాలు, విద్యాసంస్థలకు నిర్ణీత దూరంలో మద్యం విక్రయాలు జరపకూడదనే నిబంధనను ఉన్నప్పటికీ ఈ బెల్టు దుకాణ నిర్వాహకులు విచ్చలు విడిగా చేస్తున్నారు. పెరుగుతున్న గొడవలు: పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయాలు సాగడంతో ఆ ప్రాంతంలో ఘర్షణలు పెరుగుతున్నాయి. తాగుబోతుల గొడవలతో మహిళలు, స్థానికులు ఆ దారిలో నడవాలంటేనే జంకుతున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ బెల్టు దుకాణాలపై ఎక్సైజ్ అదేవిదంగా పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి దాడులు నిర్వహించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల పరిసరాల్లో ఉన్న అక్రమ దుకాణాలను వెంటనే మూసివేసి, విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని కోరుతున్నారు.

# ఐకేపీ(ఇందిరా క్రాంతి పథకం) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట/ప్రజాదర్బార్, ఏప్రిల్ 11: మండలంలోని ఇమాంపేట్ గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఇమాంపేట్ సంఘబంధం-1 మరియు 2, ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అంది స్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహాస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కా వున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇమాంపేట గ్రామ సర్పంచ్ నరిగే నాగేశ్వరి నాగరాజు, ఉప సర్పంచ్ చింత చైతన్య సతీష్,మాజీ సర్పంచ్ పాముల ఉపేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నకిరేకంటి బాలకృష్ణ,అబ్దుల్ కరీం,వార్డ్ సభ్యులు మునగాల జ్యోతి సాలయ్య, రేగురి హరీష్, నకిరేకంటి మాధవి సురేందర్, నాశబోయిన స్వాతి రవి, నకిరేకంటి మానస సతీష్,మునిసిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు బైరు నాగరాజు,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మహిళా సంఘం అధ్యక్షులు,మరియు లు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఔషధాల డోసు మించరాదు -ఔషధ నియంత్రణ బలోపేతం

## - ఏ ఎం ఆర్ పై అవగాహన కల్పించిన డ్రగ్ ఇన్స్పెక్టర్






ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజాదర్బార్): మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కోమల్ల దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం హెల్త్ వీక్ 6వ రోజు సందర్భంగా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఔషధాల దుర్వినియోగం, మత్తు పదార్థాల నివారణపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని డ్రగ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న క్యూర్ ఆర్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్తుకు బానిసైన వారి కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో 10 బెడ్లతో కూడిన డ్రగ్ అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా నర్సింగ్ మెడికల్ విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ములుగు జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్ట్‌లు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో బొంతు శ్రీదేవి యాదవ్

- నాచారం, ఏప్రిల్ 11 ( ప్రజాదర్బార్ )కుషాయిగూడ డివిజన్ లో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత సంస్కర్త అని కొనియాడారు. మహిళా విద్యకు మరియు సామాజిక న్యాయానికి ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ శనీశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా దర్బార్)శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్రమాసం మాసం కృష్ణ పక్షం నవమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# నిఘా నేత్రాలతో నేరాలకు నియంత్రణ..!

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి..!



హుస్నాబాద్ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): అక్కన్నపేట్ మండలంలోని కట్కూరు గ్రామంలో సిసిటివి కెమెరాల ఏర్పాటుపై అక్కన్నపేట్ ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ సిఐ శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సిద్దిపేట సురక్ష నేత్ర'కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని ప్రధాన ప్రవేశ ద్వారాలు మరియు నిష్క్రమణ మార్గాల వద్ద విధిగా సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

గ్రామ అభివృద్ధిలో భద్రత కూడా ఒక భాగమని, సర్పంచులు, గ్రామ పెద్దలుతమ గ్రామాల భద్రత కోసం చొరవ తీసుకుని కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సిసిటివి కెమెరాల ఏర్పాటు ద్వారానేరాల నివారణతో పాటు,ఏదైనా సంఘటన జరిగినప్పుడు నింది తులను త్వరగా పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక అక్కన్నపేట్ ఎస్ ఐ ప్రశాంత్ , గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

చేవెళ్ల,ఏప్రిల్ 11(ప్రజాదర్బార్):రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఆదివారంభారీఅగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రత్నదీప్ సమీపంలోని సుమీత్ ఫిల్లింగ్ స్టేషన్ వెనుక ఉన్న ఓ ఫర్నిచర్ షాప్‌లో అకస్మాత్తుగా మంటలు ఎగసిపడుతున్నాయి. అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మూడు ఫైరిం జన్ల సహాయంతోమంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఫర్నిచర్ షాప్‌లో ఉన్న దహనశీల పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగిఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నప్ప టికీ,అగ్ని ప్రమాదానికి గల అసలు కారణాలు తెలియాల్సి ఉంది.స్థాని కులుభారీగా



చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సహకరిస్తున్నారు. పోలీ సులు ప్రాంతాన్ని నియంత్రణలోకి తీసుకుని ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు.

# రిమ్స్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. - ఆడిటోరియంలో ఔషధ నియంత్రణపై అవగాహన సదస్సు..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11: రిమ్స్, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్న ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఔషధ నియంత్రణపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన ప్రశంస పత్రాలను, బహుమతులను అందజేశారు.

అంతకుముందు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డి-అడిక్షన్ సెంటర్‌లో అందిస్తున్న చికిత్సలను, వైద్యులను, రోగులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్ఐ సందీప్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే అరైవ్ అలైవ్ లక్ష్యం - సిఐ వెంకటేశ్వర్లు

రామన్నపేట ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశానుసారం రామన్నపేట పోలీస్ స్టేషన్ లో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై నాగరాజు ల ఆధ్వర్యంలో సర్పంచ్ లు,ఆటో ట్రాక్టర్ డ్రైవర్లలకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐ,ఎస్సై మాట్లాడుతూ రామన్నపేట మండలంలో ఉన్నఅన్ని గ్రామా లలో రోడ్డు, మలుపుల దగ్గర సైన్ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ,గుం తలను పుడ్చాలని రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న అనవసరపు చెట్లను తొలగించాలని ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలని తప్పకుండ హేల్మట్ దరించి వా హనం నడపాలని,వా హనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ ఇన్సురెన్స్



తప్పకుండ ఉండాలని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ సేవించి వాహనం నడపవద్దని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు.

# నేడు హిందూ సమ్మేళన కార్యక్రమం



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 11, హిందూ బంధువుల ఐక్యతతో హిందూసమ్మేళన కార్యక్రమం నేడుచింతల్ డివిజన్ పరిధి పట్వారి ఎంక్లేవ్ లోని వైఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 6గంటలకు నిర్వహిం చనున్నట్లు హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు కావున చింతల్ డివిజన్ పరిధిలోని హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో రాజా సదానంద్ ఉప్పల రాజు దయానంద్ రంగాచార్యులు రవీందర్ రెడ్డి బాలమణి భీమ్ సేన్ సామ్రాట్ ప్రేమ్ మధు బాల చిన్నయ్య వేణు రామకృష్ణ ఆదిత్య రామ్ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# మద్దూరు జనరల్ సెక్రటరీకి సన్మానం



మద్దూర్,ఏప్రిల్ 11 ప్రజా దర్బార్ : మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కుడుగుంటనరసింహులు గౌడ్, నారాయణపేట జిల్లా జనరల్ సెక్రటరీ జంగం బాబును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలకు చేరువై సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సూచించారు. నాయకుల సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, కూతల శీను, నాగరాజు గౌడ్, విజయ్, లొట్ల శ్రీనివాస్ గౌడ్, వీరన్న గౌడ్, బాబు గౌడ్, కుడుగుంట వెంకట్రాములు, బీములు, ఉషన్ గౌడ్, వెంకట సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు



మిర్యాలగూడ, ఏప్రిల్ 11 ప్రజా దర్బార్; మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఢీకొని మహిళకు గాయలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....

నల్గొండకు చెందిన మరియమ్మ అనే మహిళ బస్టాండ్ లో నడుచుకుంటూ వెళ్తుంది. ఈ క్రమంలో దేవరకొండ బస్సు డ్రైవర్ బస్సును రివర్స్ తీస్తూ మరియమ్మను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో మరియమ్మ తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 ద్వారా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటన పై మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వడ్డేపల్లి గ్రామంలో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## - వడ్డేపల్లి సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్

రాయపోల్ ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): గ్రామ ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డేపల్లి సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్. శనివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో మెడిసిటీ ఆసుపత్రి సౌకర్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి,ఈ శిబిరంలో ప్రజలకు చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై వైద్య సేవలను పొందారు.మొత్తం 100 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయగా, ఆరోగ్య పరిస్థితి



ఆధారంగా 36 మందిని మెరుగైన చికిత్స కోసం హాస్పిటల్‌కు రిఫర్ చేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్లు మహాలక్ష్మి, శ్రీరాజ్, అమృత, మాధురి, రచన, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# గంజాయి ముఠా గుట్టు రట్టు..నలుగురు అరెస్ట్



మేళ్ళచెర్వు ఏప్రిల్ 11: ప్రజా దర్బార్ మేళ్లచెరువు గ్రామ పరిసరలలో గంజాయిని విక్రయిస్తున్న ముఠాను పట్టుకోవడంలో మేళ్లచెరువు పోలీసులు ఆకచక్యతను ప్రదర్శించారు . మేళ్లచెరువు పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి పరమేష్ వివరాలను వెల్లడించారు.

మేళ్లచె రువు గ్రామ శివారులోని వెంకటరామాపురం జంక్షన్ వద్ద గంజాయి అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఎస్ఐ పరమేష్ తన సిబ్బంది కలిసి మేళ్లచెరువులోని వెంకట రామాపురం జంక్షన్ వద్ద నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని విచారించగా వారు భయంతో ఇందులో గంజాయి ఉందని సమాధానం చెప్పినారు అని అన్నారు.

వారి వద్ద1.500 గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న వారిలో గుంద్రోత్ వెంకట్ శ్రీహర్ష వయసు 23 సంవత్సరాలు, పందిరి నరసింహారావు వయసు 35సంవత్సరాలు, తుపాకుల ఉపేందర్ వయసు 26సంవత్సరా లు,కామల్ల శ్రీనివాస్ వయసు 30 సంవత్సరాలు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయి వారి వద్ద ఉన్న బజాజ్ సిటి 110 నెంబర్ గల బైకు ను సీజ్ చేసి మాదకద్రవ్యాల చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని వెల్లడించారు .

# అత్యవసరంలో ఆదుకున్న 108 సిబ్బంది, తల్లి బిడ్డ క్షేమం

## - పురిటి నొప్పుల్లో సహాయం చేసిన 108 ఇంట్లోనే జన్మించిన పాప



దౌల్తాబాద్ ఏప్రిల్ 11(ప్రజాదర్బార్) దౌల్తాబాద్ మండలం ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన గుడిదిమల్ల నవనీత (32)కు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు.

వెంటనే స్పందించిన మిరుదొడ్డి 108 సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. గర్భిణీకి నొప్పులు తీవ్రమవడంతో, ఈఎంటీ నవీన్, పైలట్ ఎల్లయ్యలు ఇంటి వద్దనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు.

నవనీత పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వగా, అనంతరం తల్లి-శిశువులను గజ్వేల్‌లోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు నవనీత, నాగరాజు కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్, జిల్లా ఎగ్జిక్యూటివ్ తిరుపతి సూచించారు.

# కార్మికుల శ్రమను గుర్తించని ఐటీసీ యాజమాన్యం

## -కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ

బూర్గంపహాడ్,ప్రజాదర్బార్ ఏప్రిల్ 11: కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐటీసీ యాజమాన్యం కనీసం గుర్తించడం లేదని...ఏదేమైనా రానున్న రోజుల్లో రిలేదీక్షలు కాస్తా సమ్మెగా మారతాయని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య,ఎండీ యాకూబ్‌పాషాలు హెచ్చరించారు. శనివారం 17వ రోజుకు చేరిన దీక్షా శిబిరంలో కార్మిక సంఘం జేఏసీ కో కన్వీనర్లు షేక్ యాకూబ??పషా, బల్లెంనాగయ్య, ఆకిని సర్వేశ్వరరావు, సభ్యులు మర్రి వెంకటరెడ్డి, మహిళా కార్మికురాలు డి.మణిలు దీక్షల్లో పాల్గొని కాంట్రాక్టు కార్మికులకు మద్దతు పలికి వారి న్యాయమైన కోర్కెలు యాజమాన్యం తీర్చాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఐటీసీపై ఉందని, అయితే ఇప్పటికీ కూడా ఐటీసీ కార్మికుల శ్రమను గుర్తించడంలేదని, రిలేదీక్షలు



చేపట్టి 17రోజులైనా ఐటీసీ యాజమాన్యం కార్మికుల శ్రమను గుర్తించడంలో మార్పు రాకపోవడం సిగ్గుచేటన్నారు.

ఇప్పటికైనా కార్మిక సంఘ నాయకులను చర్చలకు పిలిచి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో సమ్మెబాటతప్పదని హెచ్చరించారు. ఈదీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు మర్రి వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# బియ్యం, గోధుమపిండి ఇస్తామని వృద్ధురాలిని బెదిరించిన దుండగులు

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 11: వృద్ధురాలిని గోధుమపిండి, బియ్యం ఇస్తామని బెదిరించి మెడలో బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించి పరారైన సంఘటన శనివారం మండలంలోని జింకలగూడెం సమీపంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పాల్వంచ సీఐ సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లోని కుక్కునూరు మండలం వేలేరుకు చెందిన వృద్ధురాలిని ఏ కొండూరు మండలం ఏ కొండూరు తండాకు చెందిన మురళినాయక్ అనే వ్యక్తి తన స్నేహితుడైన కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి ద్విచక్రవాహనంపై వచ్చిబూర్గంపహాడ్లో ఉచితంగా బియ్యం, గోధుమపిండి ఇప్పిస్తామని చెప్పి వాహనంపై ఎక్కించుకుని జింకలగూడెం దాటిన నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో ఆమెను బెదిరించి మెడలో ఉన్న బంగారు ఆభరణాలతో పాటు వెండి ఆభరణాలు, రూ.3వేల నగదు, సెల్ఫోన్ దొంగిలించి పరారయ్యారు. ఈ సంఘటనకు పాల్పడిన బానావత్ మురళీనాయక్ను పోలీసులు అరెస్టు చేసి అతని వద్దదొంగిలించిన బంగారు ఆభరణాలు,చెవిదిద్దులు, వెండిపట్టీలు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్కు తరలించామని, మరో వ్యక్తి కొప్పుల వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

# బావిలో పడిపోయి..

## రైతు గల్లంతు అనుమానం

చేవెళ్ల, ఏప్రిల్ 11(ప్రజాదర్బార్ ): మండలంలోని ఛన్వలి గ్రామానికి చెందిన ఓ రైతు అనుమానాస్పదంగా గల్లంతైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పట్లన్నగారి రఘువీర రెడ్డి (45) శుక్రవారం రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.భార్య సుకన్య తెలిపిన వివరాల ప్రకారం..

ఏప్రిల్ 10న రాత్రి ఆయన ఇంటికి రాలేదు. ఫోన్‌కు కూడా స్పందించకపోవడంతో అను మానం వ్యక్తమైంది. అదేరాత్రి 9నుంచి 10 గంటల మధ్య వ్యవసాయ పొలానికి వెళ్లి వెతికినా ఆయన ఆచూకీ ల భించలేదు. శనివారం ఉదయం మామ మాణిక్య రెడ్డితో కలిసి మళ్లీ పొలానికి వెళ్లి వెతికారు. ఈసందర్భంగా పొలంలోని బావి వద్ద ఆ యన మొబైల్ ఫోన్, చెప్పులు కనిపించాయి. దీంతో బావిలో నీళ్లు తీసుకునే సమయంలో జారిపడి పడిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఈనెల 20న అమరవీరుల సంస్మరణ దినం..

## ఎమ్మెల్యే తో కలిసి ఏర్పాటు పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాదర్బార్ ఇంద్రవెల్లి,ఏప్రిల్ 11: ఈ నెల (ఏప్రిల్ 20)న నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా.ఇందులో అధికారులు, సిబ్బంది, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు.





## ఘనంగా మహాత్మ పూలే జయంతి వేడుకలు..

మేళ్ళచెరువు: ఏప్రిల్ 11 ప్రజా దర్బార్ :మేళ్లచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వం కోసం,మహిళల విద్య కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన కృషినిఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహనీ యుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆనాడు ఆయన మహిళ అభ్యుద యానికి పునాదులు వేశాడని, తన సతీమణికి విద్యను నేర్పి మొట్టమొదటి ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన గొప్ప మేధావి పూలే అని,ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన బిఎల్ఆర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 11 ప్రజా దరర్: మిర్యాల గూడ డంపింగ్ యార్డ్ లో చెత్త రీ సైక్లింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం నల్గొండ డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న చెత్త రీ సైక్లింగ్ యంత్రాన్ని శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషనవీన్ లతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. చెత్త రీ సైక్లింగ్ యంత్ర పరికరాల పనితీరు ఉపయోగం దాని నిర్వహణ ఖర్చు తదితర వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, త్వరలోనే మిర్యాలగూడ డంపింగ్ యార్డ్ లో వ్యర్ధాల తొలగింపుకు అదే తరహా రీ సైకిల్ యంత్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిఈ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కులం, మతం వ్యవస్థ నడుస్తుంది

- ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న పాలకులు - అణగారిన వర్గాలకు స్వేచ్ఛ లేకుండా పోతుంది
- అంబేద్కర్ వాదాన్ని దళిత బహుజనులు అందిపుచ్చుకోవాలి
- తిమ్మాపూర్ లో బొడ్రాయి ఎదుట అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఓ చరిత్ర
- ఓటును నోటుకు అమ్ముకోవద్దు - బహుజనలంతా చైతన్యం కావాలి
- అరుణోదయ విమలక్క, తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్
- దరువు సంస్థ వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న - తిమ్మాపూర్ లో అంబేద్కర్ జాతర




జగదేవపూర్ (ప్రజాదర్బార్) ఏప్రిల్ 11: దేశంలో ప్రజాస్వామ్యన్ని దేశ పాలకులు హరిస్తున్నారని ఆరోణదయ విమలక్క అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్‌లో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంటేరు ప్రతాప్ రెడ్డి, అరుణోదయ సాంస్కృతిక వ్యవస్థాపక అధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వి రాజ్, దరువు సంస్థ వ్యవస్థాపకుడు దరువు ఎల్లన్నలు హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విమలక్క మాట్లాడుతూ...ఏనుబై ఏళ్లు అవుతున్న దేశ పాలకులు ప్రజాస్వామ్యన్ని హరిస్తున్నారని ఆరోపించారు. దేశంలో మాట్లాడే హక్కు పాట పాడుకునే హక్కు లేనప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడ అమలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కులం మతం వ్యవస్థ నడుస్తుందని, దీంతో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అణగారిన వర్గాల ప్రజల చైతన్యంతోనే బహుజన రాజ్యం సాధ్యమవుతుందన్నారు. తెలంగాణలో చాలా దళిత మహిళలు బతుకమ్మ పండుగకు దూరంగా ఉన్నారని బహుజన బహుజన బతుకమ్మతో చైతన్యం తీసుకరావడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలను పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నయని ఆరోపించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందడుగు వేయాలన్నారు.

**అసెంబ్లీకి పంపిస్తే..!**

ముప్పై ఏళ్లుగా పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం ఉద్యమం చేస్తున్నానని బిఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తిమ్మాపూర్ లో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో కాకుండా తెలంగాణ వ్యాప్తంగా పేద ప్రజల పక్షాన నిలబడి కలబడి, కేసులు జైలు జీవితాలను అనుభవించినట్లు వివరించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేయడమే తమ లక్ష్యమని ఒకసారి అసెంబ్లీకి పంపిస్తే వారి పక్షాన నిలబడి పేద ప్రజలకు న్యాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రభుత్వాలు పక్కన పెడితే ప్రజల సమస్యలు పరిష్కారమే తమ లక్ష్యం అన్నారు. ఎక్కడ ఆపదొచ్చిన క్షణాల్లో అక్కడ నిలిచి వారికి అండగా నిలుస్తున్నట్లు వివరించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి నేటి యువత అంబేద్కర్ చరిత్రను చదివి ప్రజలకు న్యాయం చేసే విధంగా చైతన్యం కావాలన్నారు.

**దరువు ఆట.. జనం పాట..!**

దరువు సంస్థ వ్యవస్థాపకులు గాయకుడు దరువు ఎల్లన్న తన ఆటపాటలతో అందర్నీ చైతన్య పరిచారు. వేదికపై బహుజన పాటలు పాడుతూ అంబేద్కర్ గురించి పాట రూపంలో ప్రజలకు వివరించారు. కుల వ్యవస్థ వివక్షత కుల వృత్తుల పై పాడిన పాటలు అందర్నీ ఆలోచింపజేశాయి. దళిత బహుజనులు చైతన్య మైతేనే అంబేద్కర్ కలలు కన్నా రాజ్యాధికారం సాధ్యమవుతుందని పాట రూపంలో ప్రజలకు వివరించారు. అంటరానితనం నేటికీ ఇంకా అక్కడక్కడ కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బహుజన యువకులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని చైతన్యమైనప్పుడే బతుకులు మారుతాయి అని రాజ్యాధికారం సాధ్యమవుతుందని వివరించారు. ఎల్లన్న ఆటపాటలకు తిమ్మాపూర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

**రాష్ట్రంలో ఎక్కడ లేదు..!**

తిమ్మాపూర్ గ్రామంలో నడి ఒడ్డునబొడ్రాయి ఎదుట అంబేద్కర్ విగ్రహం పెట్టడం ఓ చరిత్ర అని తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్విరాజ్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా గ్రామాలు అంబేద్కర్ విగ్రహాలు ఉన్నప్పటికీ ఒక వాడకు ఒక గల్లీకో పరిమితమైనవి తప్ప ఒక బొడ్రాయి ఎదుట అంబేద్కర్ విగ్రహం పెట్టడం తిమ్మాపూర్ ప్రజలు చరిత్ర సృష్టించారని సంతోషం వ్యక్తం చేశారు.

దళిత బహుజనులు అంబేద్కర్ వాదాన్ని అమలు చేయాలంటే తమ ఓటునుడబ్బులకు అమ్ముకోవద్దని సూచించారు. మన ఓటు మన సీటు అనే లక్ష్యంతో ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని వివరించారు. ఆదిపత్య కులాలవారు డబ్బుతో రాజకీయం చేస్తున్నారని చట్టాలు వారి చుట్టాలుగా మలుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటప్పుడు ఓటు రూపంలో దళిత బహుజనులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. స్థానిక సర్పంచి రాజును ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు స్థానిక బస్టాండు నుండి గ్రామ ప్రజలు అంబేద్కర్ వాదులు,అభిమానులు, వివిధ సంఘాలు, ప్రజా సంఘాల వారు డబ్బు సప్పులతో టపాసులు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు కొట్టాలయాదగిరి,సర్పంచ్‌లుశ్రీనివాస్ గౌడ్,ఎల్లేష్, ఓంప్రకాష్, పద్మారావు, కుమార్, ఎంఈఏఫ్ రాష్ట్ర కార్యదర్శి చేబర్తి యాదగిరి, వెంకట్ కిరణ్,ఉపసర్పంచ్‌లు మామిండ్ల కిషన్ యాదవ్,మచ్చ గణేష్, మరాటికృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ శ్రీశైలం,అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయ కులు యాదగిరి,లక్ష్మణ్,కనకయ్య, సత్యనారాయణ, స్వామి,రమేష్, ఉప్పలయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం
# అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు

ఏ జి పి పసుల కృష్ణ
– ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం
సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య
జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు




ప్రజా దర్బార్ ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11:కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఏ జి పి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు కొని ఆడారు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎన్నడు లేని విధంగా కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి వన్ సైడ్ లో ఎల్లారెడ్డిపేట మండల మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సభావేదిక పై మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల ప్రతినిధులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. సామాజిక విప్లవ పితామహుడు మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు 18 27లో ఏప్రిల్ 11న జన్మించాడని 1890 వరకు ఆయన కొనసాగర న్నారు. సావిత్రిబాయి పూలేను 14 సంవత్సరాల వయసులో వివాహం చేసుకొని అనంతరం ఆమెను చదివించి టీచర్ ట్రైనింగ్ ఇప్పించగా తొలి మహిళ ఉపాధ్యాయులుగా ఆమె ఉద్యోగంలో చేరారన్నారు మహిళలు చదివి సమాజంలో ఉద్ధరించాలంటే మహిళలకు చదువు అవసరం అని అనేక పాఠశాలలో నెలకొల్పినారని ఆయన గుర్తు చేశారు,ఏఎంసి చైర్మన్ షేక్ సబీర బేగం గౌస్ .సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు.

విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంద. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామన్నారు, డిప్యూటీ ఎమ్మార్వో గోపాల్,మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్ అగ్రహారం సర్పంచ్ మామిండ్ల కిషన్,మహాత్ముల జయంతి ఉత్సవాలకమిటీ మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి, కో కన్వీనర్ ఖానాపూర్ లక్ష్మణ్, మీసం రాజ్యం నంది కిషన్ కంచర్ల నర్సింలు , సింగారం దేవరాజు, తిరుపతి, జితేందర్, కంచర్ల పరుశురాములు మానుక కుమార్ యాదవ్, మాలోత్ కిరణ్ నాయక్ అనిల్ ఎడ్ల సందీప్ వివిధ కుల సంఘాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# నూతన విద్యా కమిషన్‌పై వ్యతిరేక స్వరాలు

అల్వాల్, ఏప్రిల్ 11 (ప్రజాదర్బార్): అల్వాల్ మండలంలోని ఎస్పీఆర్ డిగ్రీకళాశాలలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్––2026 నివేదికపై చర్చాగోష్టి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిషన్ నివేదికను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాతీయ సలహాదారు మడిశెట్టి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, కమిషన్ ప్రతిపాదనలు విద్యలో అసమానతలను పెంచే ప్రమాదం ఉందని, ప్రైవేటీకరణకు దారి తీసే సూచనలు పేద, గ్రామీణ విద్యార్థులకు నష్టకరమని విమర్శించారు. స్థానిక భాషల ప్రాధాన్యత తగ్గించడం, ఫీజుల పెంపు అవకాశాలు, ప్రభుత్వ పాఠశాలల బలహీనత వంటి అంశాలను తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ, పాఠశాలల ఏర్పాటు, మధ్యాహ్న భోజన పథకం, ఫీజుల నియంత్రణ, 10ం2ం3 విధానం కొనసాగింపు, ఈఏపీసెట్ యథాతథంగా నిర్వహణ, కాంట్రాక్ట్ నియామకాల రద్దు వంటి పలు అంశాల్లో మార్పులు చేయాలని సూచించారు. విద్య అందరికీ హక్కు అని, కమిషన్ నివేదికను పునఃసమీక్షించి విద్యార్థులు,ఉపాధ్యాయుల అభిప్రాయాలతో కొత్త విధానం తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# పెగడపల్లిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

## రాబోయే జయంతి ఉత్సవాల వరకు విగ్రహ ప్రతిష్టకు కాంగ్రెస్ పార్టీ నాయకుల హామీ..



పెగడపల్లి /జగిత్యాల/ ఏప్రిల్ 11(ప్రజా దర్బార్); జగిత్యాల జిల్లా పగడపల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల వరకు నూతన విగ్రహం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

బీసీల42% రిజర్వేషన్లు వచ్చేంతవరకు బీసీ లందరూ ఐక్యతతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గర్వంద శేఖర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు బండారి బీరయ్య, సలహాదారులు నెల్లి మల్లేశం,చిన్నం తిరుపతి,ముల్క రాజేశం, కోశాధికారి గంగుల కొమురెల్లి, జిల్లా బీసీనాయకులు ఉప్పు రవి,ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు మోకినపల్లి గోపాల్, ఇస్లావత్ రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవినాయక్,నాయకులు మేక సుధాకర్ రెడ్డి, కడారి తిరుపతి,తోట మల్లేశం, పూసాల తిరుపతి, నీరటి రాజేందర్, పుల్కం జలపతి, చెట్ల కిషన్, విజయ భాస్కర్ ,పెద్ద సత్యం, మహేష్ ,చిరంజీవి నాయక్, నాగరాజు, వంశీధర్ రావు, ఎల్లయ్య, కొత్తూరు బాబు, బొమ్మన పురుషోత్తం, మోదంపల్లి అంజి బాబు, బొమ్మనశంకర్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను సాధిద్దాం



మిర్యాలగూడ,ఏప్రిల్ 11, ప్రజా దర్బార్: సంఘసంస్కర్త, అనగారిన వర్గాల దీన జన బాంధవుడు, సమ సమాజ నిర్మాణ కృషివలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాత అయిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 199వజయంతి సందర్భంగా శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష నవీన్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధకారంలో మగ్గిన సమాజానికి అక్షరాల దీపం వెలిగించి అణగారిన వారిని శబ్ద అరుపులను ఆవేదన కాదు ఉద్యమంగా మలిచిన మహనీయుడని కొని ఆడారు. బాలికల విద్య కొరకు విశేషంగాకు కృషి చేసిన ఆయన వారి కొరకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ బ్లాక్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, కౌన్సిలర్లు దేశిరెడ్డి అలేఖ్యశేఖర్ రెడ్డి, అడావత్ అశోక్ నాయక్, ఆంగోతు చక్రి నాయక్, అవట శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, కుమారి, సర్పంచులు బెజ్జం సాయి, సిద్దు నాయక్, నా యకులు పోలగాని వెంకటేష్ గౌడ్, సారెడ్డి శంకర్ రెడ్డి, బాసాని గిరి తదితరులు పాల్గొన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో..... అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే

199వ జయంతి వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రతినిధులను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు బాలికల విద్యతోపాటు సమసమాజ స్థాపన కొరకు ఆయన చేసిన కృషిని కొనియాడి ఆయన స్ఫూర్తితో పని చేయాలన్నారు. అనంతరం బీసీప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ నాయకులు కోళ్ల సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా సభాధ్యక్షులుగా కస్తూరి ప్రభాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసిం హారెడ్డి, నాయకులు బంటు సైదులు, దాసరాజు జయరాజు, మారం శ్రీనివాస్, చేగొండి మురళి యాదవ్, రాంబాబు,మహేష్ గౌడ్, పున్న రాములు కంచి సత్యనారాయణ, లింగంపల్లి చిరంజీవి,సత్యం పొదిలి శ్రీనివాస్ పెద్ది శ్రీనివాస్ రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ నిర్వహణ
## గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన
## బీరోలు పంచాయతీ
## ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం



ప్రజాదర్బార్ పాలేరు ఆర్సీ గరిణె నాగేశ్వరరావు ఏప్రిల్ 11: తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణ,పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలకు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గుమ్మడి దేవభిక్షం, ఉపసర్పంచ్ పులుగుజ్జ మంగమ్మ వారు మాట్లాడుతూ..సమాజంలో ఆరోగ్యవంతమైన తరం ఏర్పడాలంటే గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు సరైన పోషకాహారం అందించడం చాలా అవసరమని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన పెరుగుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవల గురించి వివరించారు. గర్భిణీలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె సూచించారు. ఏఎన్ఎం ఎన్. ఉప్పలమ్మ మాట్లాడుతూ..తల్లి, శిశువుల ఆరోగ్య సంరక్షణలో పరిశుభ్రత, పోషకాహారం, టీకాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీలు మరియు బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి. లక్ష్మీకాంత, జి.పద్మ, డి.పద్మ, జి.నీలమ్మ, ఆయమ్మలు,ఆశా వర్కర్లు ఎల్. లక్ష్మి, సీహెచ్. నాగలక్ష్మి, బి. ఊర్మిళ పాల్గొని గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com